18 వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
ఆదివారం | 2 మార్చి 2025 | పేజీలు 12

## వైభవం కైలాసనాథుని కల్యాణోత్సవం

**వరునిగా సోమస్కాంద మూర్తి, వధువైన జ్ఞానాంబిక**

**భక్తులు వద్దకే భక్తవత్సలుడు**




**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తమిళ సంప్రదాయ పద్ధతిలో సోమస్కాంధుడు. విశేష అలంకరణలో జానమ్మ, శ్రీకాళ హస్తీశ్వర స్వామి దేవస్థానం మహాశివరాత్రి బ్రహ్మోత్స వాల్లో భాగంగా శనివారం ఉదయం భక్తవత్సలుడు కల్యాణం వైభవంగా జరిగింది. మేళ తాళాలు మంగళ వాయిద్యాలు భజంత్రీలు నడుమ స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం ముక్కోటి దేవతల సాక్షిగా ప్రధాన ఘట్టం గా అర్చక స్వాములు భక్తులకు వివరించారు. గతంలో స్వామి అమ్మవారి పెళ్లితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరూ దేవుడి వివాహంతో పాటు కళ్యాణం చేసుకునేవారు. గత ఐదు సంవత్సరాలుగా వివాహాలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ ఏడాది

మిగతా 2లో

## గత పాలకులు అడవి పందుల్లా

# రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు




**గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి మొహంలో చిరునవ్వు లేదు**

**పేదరికం లేని సమాజమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోంది**

**బడ్జెట్ నందు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అధిక ప్రాధాన్యత ఇచ్చాం**

**మే నెల నుంచి తల్లికి వందనం, ఉగాది నుంచి పీ4కు శ్రీకారం**

**జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయు పోస్టులు భర్తీ చేసి పోస్టింగులిస్తాం**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెల్లడి**

**చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ**

**జీడీ నెల్లూరులో 2 వేల ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేస్తామన్న సీఎం చంద్రబాబు**

**చిత్తూర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యత ఇచ్చామని, రాష్ట్ర ప్రజలఅభ్యున్నతి లక్ష్యంగా ఎన్డీఏ ప్రభుత్వ పాలన సాగుతోందని సీఎం చంద్రబాబు అన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఏ ఒక్కరి ముఖాల్లో చిరు నవ్వులేదని, కూటమి ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక అంద రూ సంతోషంగా ఉన్నారన్నా రు. చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరులో పింఛన్ల పంపిణీలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. బీసీ కాలనీలో గీత కార్మికుడు వాసు, ఎస్సీ కాలనీలో వసంతమ్మ ఇంటికి వెళ్లి స్వయంగా పెన్షన్ అందజేశారు. అనంతరం పేదల సేవలో కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ గత పాలకులు రాష్ట్రాన్ని అడవి పందుల్లా దోచుకుతిన్నారని, రూ.10 లక్షల కోట్ల అప్పుల భారం ప్రజలపై మోపా రని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధి కోసం ఒక్కో అడుగు ముందు కు వేస్తున్నాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేం దుకు చిత్తశు ద్ధితో ప్రతి నిమిషం పనిచేయ డంతో పాటు నేతలను, అధికార యంత్రాంగాన్ని అభి వృద్ధిలో భాగస్వామ్యం చేస్తున్నా నని ముఖ్యమంత్రి అన్నారు. కేవలం 9 నెలల్లో రూ.6 లక్షల 50వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని తద్వారా 5లక్షల ఉద్యోగాలు

మిగతా 8లో

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి

# అనారోగ్యం




**అందుబాటులో లేని డాక్టర్లు రోగులకు కరువైన వైద్యం**

**నర్సులే ఆరోగ్య కేంద్రానికి పెద్దదిక్కు రోగులకు తెలిసి తెలియని వైద్యం**

**తడ, మేజర్‌న్యూస్:** నిరుపేద ప్రజలకు కొండంత అండగా ఉండవలసిన ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అనారోగ్యానికి గురవుతున్నాయి. డాక్టర్లు అందుబాటులో లేక రోగులు వైద్యం కోసం ఎదురు చూస్తున్నారు. డాక్టర్లు చుట్టం

మిగతా 8లో



## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు ఎస్పీ సందర్శన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఇంటర్మీడియట్ ఎగ్జామ్స్ జరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు, పలు పరీక్షా కేంద్రాలను శనివారం సందర్శించి పరీక్షలు జరుగుతున్న విధానాన్ని అడిగి తెలుసు కున్నారు. పరీక్ష కేంద్రాలు వద్ద ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ పరీక్ష జరుగునున్నంత సమయం పరీక్షా కేంద్రల వద్ద సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. పరీక్ష కేంద్రల వద్ద ఉన్న పరిసరాలతో నిరంతర పర్యవేక్షణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాట్లను పరిశీంచారు. పరీక్ష జరుగు సమయంలో పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు, సెల్ ఫోన్ షాప్‌లు ఎలక్ట్రానిక్స్ సంబంధపడిన షాప్స్ మొదలుగునవి

మిగతా 2లో

## ఈ-పంట కలెక్టర్ సూపర్ చెక్ తనిఖీ

**ప్రతి ఒక్కరైతు తాము సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారుల సహకారంతో పంట నమోదు ఈ- క్రాప్ చేయించుకోవాలి**

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రేణిగుంట మండలం గాజులమండ్యం గ్రామ పొలాల్లో ఈ క్రాప్‌లో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ తనిఖీ చేసి రైతులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు తాము సాగుచేస్తున్న పంటలను వ్యవసాయ అధికారుల సహకా రంతో పంట నమోదు (ఈ క్రాప్) చేయించుకోవాలని

మిగతా 2లో



## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలు ఎస్పీ సందర్శన

(మొదటిపేజీ తరువాయి)



మూసి వేయాలని షాపు ఆదేశించారు. మధ్యాహ్నం 12 గంటలకు పరీక్షలు ముగిస్తాయని ఎగ్జమ్ పేపర్ మొత్తం సంబందిత కేంద్రాలకు వెళ్లే వరకు సిబ్బంది పహారా ఉండాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రల వద్ద సిబ్బంది ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు.

## సీఎం చేతుల మీదుగా ఇల్లు బహుకరణ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వికలాంగుడికి ఇల్లు కట్టించి తమ ఉదారతను చాటుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా వెదురుకుప్పం మండలం దేవలంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ అందజేశారు. శనివారం గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని గంగాధర్ నెల్లూరు మండలంలో జరిగిన ప్రజావేదికలో మండలంలోని మొండి వెంగనపల్లి పంచాయతీకి చెందిన నెమలగుంట గ్రామంలోని నాగరాజు వికలాంగుడు. నాగరాజు కుటుంబం సొంత ఇల్లు లేకుండా బాత్రూంలో కాలం గడుపుతూ ఉండడాన్ని గమనించిన దేవళంపేట సోక్రటీస్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ గుణశేఖర్ మనసు చలించిపోయింది. ఉన్నఫలంగా నాగరాజు కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలన్న సంకల్పంతో ఇల్లు కట్టించి శనివారం ఇంటిని సీఎం చేతుల మీదుగా బహుకరించడం పలువురిని ఆకర్షించింది. గుణశేఖర్ ఉదాహరణ పలువురు కొనియాడారు.



## ఇంటర్ పరీక్షల్లో 19 మంది విద్యార్థులు గైర్హాజరు

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన వాకాడులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాల పరీక్షా కేంద్రంలో శనివారం నిర్వహించిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలకు 19మంది విద్యార్థులు' గైర్హాజరయ్యారు. వాకాడు, కోట, చిట్టమూరు మండలాలకు సంబంధించిన జూనియర్ కళాశాలలకు చెందిన 390 మంది విద్యార్థులు వాకాడులో పరీక్ష రాయాల్సిఉంది. ఐతే 371 మంది విద్యార్థులు మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. వివిధ కారణాల వలన 19 మంది విద్యార్థులు హాజరు కాలేదని కళాశాల సిబ్బంది తెలిపారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

**వాకాడు, మేజర్‌న్యూస్:** పశువుల్లో గాలి కుంటు వ్యాధి రాకుండా ముందుస్తు టీకా తప్పనిసరిగా చేయించాలని వాకాడు పశు వైద్యశాల ఏడీ రమణయ్య రైతులకు తెలిపారు. ఆయన శనివారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. ముందుగా వాకాడులో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 1 నుంచి 31 వరకు అన్ని గ్రామాల్లో చేపట్టడం జరుగుతుందన్నారు. వైద్యులు, సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.



## దొంగ అరెస్టు... బంగారు ఆభరణాలు స్వాధీనం

**దాదాపు12 లక్షల రూపాయల విలువచేసే బంగారు నగలు స్వాధీనం.**

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ చెంచు బాబు**

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** ఒంటరి మహిళలను టార్గెట్గా చేసుకునిమెడలో బంగారు





ఆభరణాలు తస్కరించి క్షణాల్లో మాయమవుతూ నాలుగేళ్లుగా పోలీసులు కళ్ళుగప్పి తిరుగుతున్న ముందు టక్కరి దొంగను ఎట్టకేలుగా నాయుడుపేట పోలీసులు పట్టుకున్నారు. ఇక వివరాలు లోకి వెళితే నాయుడుపేట పట్టణంలోని పోగగొట్టం కాలనీ కాలవగట్టుకు చెందిన కావలి భవానీ శంకర్ అనే టక్కరి దొంగ పట్టణంలో తిరుగుతూ ఒంటరిగా ఉన్న మహిళలను, ఉదయం సాయంత్రం వేళల్లో వాకింగ్ చేసే మహిళలను టార్గెట్ గా చేసుకుని అదును చూసి వారి మెడలో ఉన్న బంగారు గొలుసులను తస్కరించి అక్కడనుండి క్షణాల్లో మోటారు సైకిల్‌పై ఉడాయిస్తాడు. ఈ తంతు గత నాలుగేళ్లుగా పట్టణంలో జరుగుతుంది. అయితే వరుస దొంగతనాలపై దృష్టి పెట్టిన నాయుడుపేట పట్టణ సీఐ బాబిల బృందం. దొంగతనాలకు పాల్పడుతున్న చైన్ స్నాచర్ భవాని శంకర్ పై నిఘా ఉంచి శుక్రవారం అరెస్టు చేశారు. అతడి వద్ద నుండి ఎనిమిది కేసులకు సంబంధించిన 12 లక్షల విలువ చేసే 8 బంగారు చైన్లు ఒక నల్లపూసల దండ మొత్తం 170 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. డిఎస్పి చెంచుబాబు తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. దొంగను పట్టుకోవ డంలో చాకచక్యంగా వ్యవహరించిన క్రైంబ్రాంచ్ రామ్మోహన్ రాజు, సుహేల్ బాబు దయాకర్ పోలయ్యలకు డీఎస్సీ చెంచుబాబు రివార్డులిచ్చి ప్రత్యేకంగా అభినందించారు.సమావేశంలో పాల్గొన్న సిఐ బాబి, ఎస్ఐ ఆదిలక్ష్మి, హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ రాజు, కానిస్టేబుళ్ళు దయాకర్, పోలయ్య, సుహేల్ బాబు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవం కైలాసనాథుని కళ్యాణోత్సవం

(మొదటిపేజీ తరువాయి)



ఆలయ అధికారుల సమాచారం మేరకు 67పెళ్లిళ్లు జరిగినట్లు అధికారులు ప్రకటించారు. జంగమయ్య కళ్యాణోత్సవం అంటే అమ్మ నాన్న అంటే విధంగా ముక్కోటి దేవతలు దగ్గరుండి స్వామి అమ్మవారి కళ్యాణం వీక్షించే విధంగా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. అలంకార మండపం నుంచి అధికార వాహనాలపై స్వామి అమ్మవార్లు భక్తులును కనువిందు చేసే విధంగా మేళ తాళాలు మంగళ వాయిద్యాలు భజంత్రీలు దూర ప్రాంతాలను నుంచి వచ్చిన కళాకారుల సమక్షంలో అర్ధరాత్రి పట్టణంలోని పెళ్లి మండపం వద్దకు స్వామి అమ్మవాళ్ళు వారి వాహనాలపై ఇచ్చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు స్వామినాథన్ గురుకుల్ , అర్చక స్వాములు కళ్యాణం కమనీయం.. వైభవంగా స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు బొజ్జల వెంకటేశ్వర్ రెడ్డి, రిషిత రెడ్డి, ఆలయం ఈఓ బాపిరెడ్డి దంపతులు, ఏఈవోలు లోకేష్ రెడ్డి, కృష్ణారెడ్డి టిడిపి శ్రేణులు చెంచాయనాయుడు పాల్గొన్నారు.



## ఈ-పంట కలెక్టర్ సూపర్ చెక్ తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ రేణిగుంట మండలం, గాజులమండ్యం గ్రామ పొలాల్లో ఈ- క్రాప్ లో గ్రామ వ్యవసాయ సహాయకులు నమోదు చేసిన పంటలను సూపర్ చెక్ తనిఖీ చేసారు. ప్రతి ఒక్క రైతు తాము సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారుల సహకారంతో పంట నమోదు (ఈ క్రాప్) చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల పంట నష్టం జరిగితే రైతుకు పరిహారం అందించేందుకు తప్పనిసరిగా ఈక్రాప్ నమోదులో రైతులు తమ పేర్లు నమోదు చేయించుకోవాలని కలెక్టర్ రైతులకు అవగాహన కలిగించారు. తమకు ఆర్.యస్.కె అధికారులు ఎప్పటికప్పుడు కలిసి సాగులో సూచనలు అందిస్తున్నారని రైతులు కలెక్టర్‌కు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా వరి పండించిన రైతు ధనంజయ రెడ్డి పొలాన్ని సందర్శించి, ఇదే విధంగా గ్రామంలోని మిగిలిన రైతులు కూడా ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించి వినియోగించడం వలన ఆరోగ్య సమస్యలు తగ్గుతాయని సూచించారు. వరి పంటకు తగిన మద్దతు ధర అమలు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ రైతులకు భరోసా ఇచ్చారు. కలెక్టర్ పర్యటనలో జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు, మండల వ్యవసాయ అధికారి సునీల్ కుమార్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు తదితరులు ఉన్నారు.



## కడివేడు రెవెన్యూ రీసర్వేపై గ్రామసభ

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కడివేడు గ్రామ రెంఎన్యూ పరిధిలోని భూముల రీ-సర్వేపై గ్రామ సభ నిర్వహించారు. శనివారం సాయంత్రం గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన గ్రామ సభలో తహసిల్దార్ శ్రీనివాసరావు ఆద్వర్యంలో నిర్వహించారు. రెవెన్య పరిధిలోని ప్రభుత్వ, దేవాదాయశాఖ భూములు గుర్తించిన అనంతరం పట్టా భూములు, ప్రభుత్వం పంపిణీ చేసిన భూములు సర్వే చేయడం జరుగతుందని తహసిల్దార్ తెలిపారు. రీ-సర్వే కార్యక్రమంలో 11 బృదందాలుగా రెవెన్యూ సిబ్బంది విడిపోయి చేయడం జరుగుతందని పేర్కొన్నారు. రీ సర్వేపై ఎటువంటి అపోహలు వద్దని ఏమైనా సమస్యలు ఉంటే తెలియచేయాలని సూచించారు.



## పని చేస్తా ప్రజల అభిమానంతోనే వస్తా

**కెఎస్ఎస్ సభ్యులకే పార్టీ పదవులు... సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే**



**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రజల కోసం పార్టీ కోసం పని చేస్తా ప్రజాభిమానంతోనే వస్తానని ఎంఎల్ఏ డాక్టర్ పాశిం సునీల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం సాయంత్రం ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో పార్టీ సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గూడూరు నియోజకవర్గం జనరల్ అవుతందన్న భయం తనకు లేదని ప్రజల కోసం పార్టీ కోసం పని చేయడంలో ఎటువంటి వెనకడుగు వేసేది లేదన్నారు. పార్టీ నాయకత్వం ఆదరణ ప్రజల ఆదరాభిమానాలు ఉన్నంత వరకు పార్టీ కోసం పని చేస్తూనే ఉంటానన్నారు. పేద ప్రజలు తన గెలుపు కోసం చేసిన కష్టం మరువనని వారి కోసం ఎంత వరకైనా పోరాడుతానని తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో నియోజకవర్గంలో తనతోపాటు పోరాడి పోలీసు కేసులు ఎదుర్కొంటున్న అందరినీ అ సమస్య నుంచి పార్టీ సహకారంతో విముక్తి చేస్తానన్నారు. ఆయా మండలాల నాయకులు కేసుల వివరాలు త్వరగా తెచ్చి ఇవ్వాలని కోరారు. ఇకపై పార్టీ పదవులు, నామినేటెడ్ పదవుల ఎంపికలో కెఎస్ఎస్ సభ్యత్వం ఉన్నవారికే ప్రాధాన్యం ఇస్తామన్నారు. నాయకులు కెఎస్ఎస్ సభ్యులుగా నమోదు కావాలని సూచించారు. ఏడు నెలల కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరించారు. సూపర్ సిక్స్ పథకాల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ బడ్జట్ సామవేశంలో పేర్కొన్నట్లు వివిరంచారు. తల్లికి వందనం మే నెల నుంచే ప్రతి విద్యార్థికి అమలు చేస్తున్నామని గతంలో లాగ ఒకరికే కాదని తెలిపారు. రైతులకు చేదోడు వాదోడుగా ఉండేదుకు పిఎం కిసాన్‌తో కలిపి 20 వేల రూపాయలు అందించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఈ ఏడు నెలల సమయంలోనే 14.79 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి నట్లు తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ 3.7 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. తూపిలిపాళెం వద్ద సముద్రపు ముఖ ద్వారం పూడిక తీతకు రూ.8కోట్లు, సాగునీటి వనరులు మరమ్మతులకు 16.22 కోట్ల రూపాయలు, ఆర్అండ్‌బి రహదారులు మరమ్మతులకు 13 కోట్ల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. తమ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, పార్టీ మండలాల అభ్యక్షులు వెంకటేశ్వర్లురెడ్డి, వెంకటేశ్వర్లురాజు, కిషోర్‌నాయుడు, మధుసూదన్‌రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాల సాధనే ధ్యేయం

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం ఎగువ సాంబయ్యపాలెం 32, బోనుపల్లి12, చిట్టత్తూరు15, గుండెలు గుంట26, కాసరం5,పిల్ల మేడు15, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే 105 మంది పదవతరగతి విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ చేసి ఈనెల 17 నుంచి జరగనున్న 10పరీక్షలో మంచి ఫలితాలను సాధించి తల్లిదండ్రులకు, విద్య నేర్పిన గురువులకు, పాఠశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని సంఘసేవకులు డాక్టర్ యల్లంపాటి కోటేశ్వర బాబు కోరారు.



# వేణుగోపాల్ రెడ్డి సహకారంతో కోనేరుకు పూర్వ వైభవం

**పుంగనూరు. మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయం ముందున్న ప్రసిద్ధి చెందిన కోనేరును జనసేన నేత ఎన్‌విఆర్ ట్రస్ట్ అధినేత వేణుగోపాల్ రెడ్డి సహాయ సహకారాల తో హిందూ జాగరణ సమితి అధ్యక్షులు త్రిమూర్త రెడ్డి జనసేన నాయకుడు శివ కుమార్‌రెడ్డి టెంపుల్ ఇన్స్పెక్టర్ మునీంద్ర పర్యవేక్షణలో కోనేటిలో నిల్వఉన్న నీటిని బయట పంపించి నీటిని శుద్ధి చేసేందుకు పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ త్వరలోనే పనులను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హిందూజాగరణ సమితి సభ్యులు రాజేష్ గంగాధర్ హరీష్ చిన్న వెంకట్ మోహన్ పాల్గొన్నారు.



# మినీ గురుకులంలో జాతీయ సైన్స్ దినోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణంలోని ఏపీటీడబ్ల్యూఆర్ మినీ గురుకులంలో జాతీయ సైన్స్ దినోత్సవం శుక్రవారం ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా శ్రీకృష్ణ సేవ సమితి అధ్యక్షులు డాక్టర్ బండి శ్యామసుందరరావు (మయూరి శ్యామ్ యాదవ్) పాల్గొన్నారు. సైన్స్ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థినులు రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ నమూనా, వేస్ట్ వాటర్‌ను పూరిఫైడ్ వాటర్‌గా మార్చే నమూనా ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఇప్పటి నుండే మీరందరూ మీలోని సృజనాత్మక ఆలోచనలు మీద దృష్టి సారించి ఉన్నతస్థాయికి రావాలని ఆకాంక్షించారు. సామూహిక జన్మదిన కార్యక్రమంలో భాగంగా 8మంది విద్యార్థునులచే మయూరి శ్యామ్ యాదవ్ దాతృత్వంతో బర్త్ డే కేక్ కట్ చేసి వారి జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో గురుకులం హెడ్ మాస్టర్ మేరీ ప్రియత, ఉపాధ్యాయు, విద్యార్థునులు పాల్గొన్నారు.



# వాయు లింగేశ్వరున్ని దర్శించుకున్న వెండి అంబారి దాతలు

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వరుని వెండి అంబారీలు దాతలు బాలసుబ్రమణ్యం మలాడి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వెండిఅంబారీ దాతలకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. వెండి అంబారీ దాతలు బాలసుబ్రమణ్యం మలాడి కుటుంబ సభ్యులతో కలిసి స్వామి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు జరుపుకున్నారు. అంజూరు తారక శ్రీనివాసులు దాత బాలసుబ్రమణ్యంకు స్వామి వారి చత్రపటాన్ని బహుకరించి ఘనంగా సత్కరించారు.



# కల్లూరు లక్ష్మీదేవికి పదోన్నతిలో న్యాయం చేయండి

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి మున్సిపాలిటీ నందు జనన మరణ రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న కల్లూరు లక్ష్మీదేవికి సంబంధించి పదోన్నతి విషయంలో న్యాయం చేయాలని అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పుణ్యమూర్తి చింతమాకుల కోరారు. శనివారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తిరుపతి మున్సిపాలిటీ నందు జనన మరణ రిజిస్ట్రేషన్ శాఖలో పనిచేస్తున్న కల్లూరి లక్ష్మీదేవి ఆయాకు సంబంధించి హెల్త్ అసిస్టెంట్ పదోన్నత వ్యవహారంపై గత మూడు సంవత్సరాలుగా జరుగుతూ ఉందని, గతంలో పనిచేసిన అధికారుల చొరవతో స్టాండింగ్ కమిటీ నందు ప్రపోజల్ పెట్టి లక్ష్మీదేవికి పదోన్నతి కల్పిస్తామని తెలియజేశారని తెలిపారు. తరువాత 2024సార్వత్రిక ఎన్నికల మోడల్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉన్నందున మున్సిపల్ శాఖ వారిచే ప్రక్రియ జరగలేదని, అటు తరువాత ఎలక్షన్ల ముగిసిన కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రెండు మూడుసార్లు నిర్వహించారని, ఆ సమావేశంలో తీర్మానం చేసి ఆమెకు పదోన్నతి కల్పించాల్సి ఉందని, కానీ మున్సిపల్ అధికారి అప్రూవల్ కాలేదని, ప్రభుత్వానికి అనుమతి కొరకు లేఖ రాస్తామని నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తూ స్థానిక ఎమ్మెల్యే నిలుపుదల చేయమన్నారు అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘం నాయకులు రెడ్డప్ప, మంజునాథ్, వెంకటేష్, కళావతి, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.




# విద్యా సామాగ్రి పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివారం చెన్నూరు బాలికల ఉన్నత పాఠశాల లో పదవ తరగతి పరీక్షలు రాయనున్న సందర్భంగా ఎగ్జామ్ ప్యాడ్ మరియు స్టేషనరీని ప్రగతి కుటుంబ సభ్యుడు ఏగ్గి రెడ్డి విజయ్ కుమార్ సహకారంతో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు బాగా రాసి అత్యధిక మార్కులు సాధించే విద్యార్థులకు ప్రగతి సేవా సంస్థ ద్వారా సత్కరించి బహుమతులు అందజేస్తామని తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మములాజాన్, వీణా పాణి, కల్పన, రవి, నారాయణ, గిరి, నాని సునీల్ ప్రగతి సేవా సంస్థ ట్రెజరీ కాటూరి శ్రీనివాసులు ప్రగతి కుటుంబ సభ్యులు పోతిరెడ్డి పెంచలయ్య, డిష్ నాగరాజు, సంచి ముని ప్రసాద్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# క్యాన్సర్ బాధితునికి అంబేద్కర్ సేవా సంఘం ఆర్థిక సాయం



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ఓ ముస్లిం వ్యక్తి క్యాన్సర్‌తో బాధపడుతుండగా వైద్య ఖర్చులకు గాను రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించారు మండలంలోని పంచాయతీ కేంద్రం లద్దిగంకు చెందిన బాబాజాన్ ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఈ క్రమంలో బాబాజాన్‌కు క్యాన్సర్‌వ్యాధి సోకింది. పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న బాబాజాన్ మెరుగైన వైద్యం చేయించుకోలేకపోతున్నాడు. దీంతో స్పందించిన అదే గ్రామానికి చెందిన అంబేద్కర్ సేవాసంఘం సభ్యులు అతనికి వైద్య ఖర్చుల కింద రూ.5వేలను అందించారు. వారి స్ఫూర్తితో అతన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సంఘం సభ్యులు మునుస్వామి మనోజ్ వెంకటేష్ ప్రేమ రాజ్ మునిరాజా జంగప్ప ముని లక్ష్మమ్మ మంజులమ్మ రమేష్ బాబు రమణ గోపాల్ పాల్గొన్నారు.

# నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని దర్గా వీధిలో ఉన్న మొహమ్మద్ ఫక్రుద్దీన్ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో శనివారం ఉదయం ట్రస్ట్ ప్రతినిధులు నిర్వహించిన పత్రికా సమావేశం నందు సంస్థ వ్యవస్థాపకులు మొహమ్మద్ మగ్దూమ్ మొహిద్దిన్ మాట్లాడుతూ ఎమ్‌ఎఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలను గత 16 సంవత్సరముల నుండి నిర్వహిస్తూ వస్తున్నామని ముఖ్యంగా రంజాన్ పండగ మాసంలో పండుగను పురస్కరించుకొని పండుగకు ముందుగానే నిరుపేద



మహిళలకు 786 మందికి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని పట్టణంలోని షాదీ మంజిల్ నందు మార్చి 12వ తేదీ బుధవారం ఉదయం 9 గంటలకు నిర్వహించదల్చామని అన్నారు. అందుకు సంబంధించి టోకెన్లను సాధుపేట సెంటర్లో షేక్ అబ్దుల్ రెహమాన్, కరీముల్లా, బనిగిసాహెబ్ పేట నందు మొహమ్మద్ అన్వర్ బాయ్, షేక్ బాబు, దర్గావీధి నందు షేక్ షబ్బీర్, జలీల్, ఎస్దాని,పెద్ద మసీదు వీధి నందు షేక్ జమాలుల్లా, జమీర్, అర్షద్, రాణిపేట సయ్యద్ అల్తాఫ్‌లను సంప్రదించి టోకెన్లు పొందవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు మొహమ్మద్ సర్తాజుద్దీన్, మొహమ్మద్ అమృద్దీన్‌లు పాల్గొన్నారు.



# తహసీల్దార్, ఎంపీడీఓలకు సన్మానం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:**

మండలం భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గేరిగా నాగరాజా ఆధ్వర్యంలో రొంపిచెర్ల మండల తహసిల్దార్ కిరణ్ కుమార్‌ను, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి మండల కమిటీని పరిచయం చేసుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల అభివృద్ధి కార్యక్రమాలకు, సమస్యలు పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం తరపున మాకు కూడా అవకాశాలు కల్పించాలని అలాగే మేము కూడా ప్రజలకు కూటమి ప్రభుత్వం తరపున అందుబాటులో ఉంటామని, అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేయడం జరిగింది.

అదేవిధంగా కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అద్భుతమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శేషాద్రి నాయుడు, ఉపాధ్యక్షులు హరిప్రసాద్, అశోక్ కుమార్, కోశాధికారి శ్రీనివాసులు, గోపి కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అలరించిన కళ

**పూతలపట్టు, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో ఉన్న గోపాల కృష్ణపురంలో రోప్స్ సంస్థ ఆధ్వర్యంలో అలరించిన కళాబృందం అవార్డు రవి అనేక కళలు నిర్వహించారు. టీం లీడర్ కె.రవికుమార్ మాట్లాడుతూ ప్రజలలో వెట్టి చాకిరి నిర్మూలన, మానవ అక్రమ రవాణా అరికట్టడానికి మనమందరం కలిసి కట్టుగా అరికట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా మనం అధిక వడ్డీలకు అప్పు చేయకుండా తమ పిల్లలను వేటి చాకిరికి బలి కాకుండా తమ పిల్లలను బడికి పంపించి బాగా చదివించి భవిష్యత్తులో ఎదగాలని చెప్పారు. అదేవిధంగా మానవ అక్రమ రవాణాను అరికట్టడానికి మనమందరం కలిసి కట్టుగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం చిత్తూరు జిల్లాలో గట్రాల మెట్ట మరియు బంగారెడ్డిపల్లి ఎస్టి కాలనీలో నిర్వహించారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాలో ముత్తుకూరు ఎస్టి కాలనీ తోటపల్లి గూడూరు ఎస్టి కాలనీ మజ్జిగ కుంట ఎస్టి కాలనీలో అలరించినారు. ఈ కార్యక్రమంలో కళాకారులు చలపతి రెడ్డప్ప సుమతి కన్నమ్మ కార్డు రవి పాల్గొన్నారు.





# ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించండి

**- ప్రజా వినతుల స్వీకరణలో అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గురజాల**

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రతి శనివారం నిర్వహించే ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుంచి అందే వినతులను, ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం చిత్తూరు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే వారి కార్యాలయం ప్రజా దర్బార్లో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. పలు ఫిర్యాదులపై అక్కడికక్కడే సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో అందే ప్రతి వినతి, ఫిర్యాదుపై సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేసి పరిష్కరించి పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలన్నారు. వచ్చిన సమస్యలు మళ్లీ రాకుండా సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరించాలన్నారు. శనివారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో మొత్తం 25 వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, తహశీల్దార్ జయంతి, ఎంపీడీవో శివరాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టిన సీఎం చంద్రబాబు

**ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌లో ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్**

**నగరి, మేజర్‌న్యూస్:** ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పెంచిన పింఛన్‌లను ఒకటో తారీఖు లబ్ధిదారులు ఇంటి వద్దే అందజేయడం జరుగుతోందని ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ అన్నారు. శనివారం పెన్షన్ల పంపిణీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ. 4 వేల రూపాయలు తీసుకుంటున్న అవ్వ -తాతల కళ్ళల్లో ఆనందం కనబడుతోందని, దివ్యాంగుల కుటుంబాల్లో ఆర్థిక భరోసా చూస్తున్నామన్నారు. ప్రజలందరి బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టింది, అభివృద్ధి, సంక్షేమం కోసం సమపాళ్లలో కేటాయింపులు.. ఇచ్చిన హామీలు నెరవేర్చే విధంగా బడ్జెట్ లో కేటాయింపులు, పేద, మధ్య తరగతి వర్గాల అభివృద్ధి, బడుగు, బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తామన్నారు.

**గుండ్రాజుకుప్పం పంచాయతీలో పెన్షన్ పంపిణీ**

ఎన్టీఆర్ భరోసా పెన్షన్ స్కీంను నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నియోజకవర్గం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో గుండ్రాజుకుప్పం పంచాయతీలో ఉన్న కూటమి ప్రభుత్వ కార్య కర్తలు లక్ష్మి పతి రాజు, ధనుంజయ రాజు, ఉమ పతి రాజు, శుభ్ర మన్యం రాజు, రవి రాజు, కిషోర్ రాజు, జన సేన యువకులు నవీన్ యాదవ్, చిరంజీవ రాజు, బి జె పీ, రాజ్ దొరై తదితరులు కలసి విజయవంతంగా పంపిణీ చేశారు.





# బ్రెయిన్ స్ట్రోక్‌కు అపోలో అత్యాధునిక వైద్య సేవలు : డాక్టర్ శ్రీనివాసన్ పరమశివం

**తిరుపతి(ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** అపోలో హాస్పిటల్‌లో బ్రెయిన్ స్ట్రోక్ కు అత్యాధునిక పద్ధతిలో వైద్య సేవలు అందిస్తున్నట్లు ప్రముఖ న్యూరో సర్జన్ చెన్నై అపోలో హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీనివాసన్ పరమశివం తెలిపారు. శనివారం స్థానిక లక్ష్మీపురం సర్కిల్ సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ఎంతో ప్రమాదకరమైన బ్రెయిన్ స్ట్రోక్‌కు చెన్నై గ్రీమ్స్ రోడ్ లోని అపోలో ఆసుపత్రిలో నూతన టెక్నాలజీతో శస్త్ర చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుండె పాడైనప్పుడు గుండెకు ఎలా యాంజియో చేస్తామో,అదేవిధంగా బ్రెయిన్ డెడ్ అయి మెదడులో రక్తం క్లాట్ అయినప్పుడు బ్రెయిన్‌కు యాంజియో చేసి క్లాత్ తొలగించవచ్చన్నారు. ప్రమాదం జరిగిన 2 నుంచి 24 గంటల లోపలలో రోగి అపోలో ఆసుపత్రికి రాగలిగితే అధునాతన శస్త్ర చికిత్స ద్వారా 80 శాతం బ్రెయిన్ స్ట్రోక్ ను అరికట్టవచ్చని తెలియజేశారు. అపోలో హాస్పిటల్ లోని నూతన టెక్నాలజీ వలన స్ట్రోక్ ఎక్కడ వచ్చిందో కరెక్ట్ ప్లేస్ ను గుర్తించి శస్త్ర చికిత్స చేయడం వలన రోగి బతికే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. అంతేకాక నూతన టెక్నాలజీతో ఎటువంటి కోత, కుట్లు లేకుండా చికిత్స నిర్వహించడమే కాక, శస్త్ర చికిత్స చేసిన అతి తక్కువ సమయంలోనే రోగి తన పని తాను చేసుకోగలరని



వారు తెలిపారు. ప్రజలు తల పగలగొట్టి ఆపరేషన్లు చేస్తారు అన్న అపోహలు మాని,సరైన సమయంలో అపోలో ఆసుపత్రికి వస్తే చిన్న హోల్ ద్వారా శస్త్ర చికిత్స చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం న్యూరో ఫిజీషియన్ డాక్టర్ కార్తికేయన్ న్యూరో సర్జరీ గురించి వివరిస్తూ న్యూరోసర్జరీ అనేది మెదడు, వెన్నుపాము,వెన్నెముక పరిధీయ నరాలను ప్రభావితం చేసే అనేక రకాల రుగ్మతల శస్త్రచికిత్స నిర్వహణతో కూడిన శస్త్రచికిత్స ప్రత్యేకత అని తెలిపారు. ఎన్నో రకాలైన సాధారణ రుగ్మతలు మెదడు,వెన్నెముక కణితి, అనూరిజం,ఏవీఎం,మెదడు,వెన్నెముక వాస్కులర్ వైకల్యం, తల, మెడ, వెన్నెముకకు గాయం, మెదడు ద్రవ సేకరణలు, మెదడు ద్రవం లీక్,మెదడులో చుట్టూ రక్తం సేకరణ, వెన్నెముక క్షీణత రుగ్మతలు, న్యూరోసర్జికల్ చికిత్స యొక్క కొత్త డొమైన్లలో పార్కిన్సోని శస్త్రచికిత్స,మూర్ఛ వ్యాధికి శస్త్రచికిత్స, మెదడు వాస్కులర్ మొదలగు ఆధునిక చికిత్సలకు అపోలో ఆసుపత్రిలో ఎంపిక కాబడిన ప్రముఖ వైద్యులచే వైద్య సేవలు అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ అపోలో హాస్పిటల్ అందరికీ అందుబాటులో ఉందన్నారు. ఈ సంద ర్భంగా శస్త్ర చికిత్స విజయవంతంగా చేసుకున్న తన భార్య గురించి నెల్లూరు జిల్లా,ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన శ్రీనివాస్ మాట్లాడుతూ పనిచేస్తూ సడన్ గా నా భార్య స్పృహ తప్పిపోవడంతో దగ్గర్లోని ప్రాథమిక ఆసుపత్రికి తీసుకెళ్తే హైబీపీ వలన కోమాలోకి వెల్లిదని,త్వరగా కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిందిగా సూచించడం జరిగిందన్నారు. వెంటనే నెల్లూరు కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా వాళ్ళు స్కానింగ్ చేసి తలలో బ్లీడై బబుల్స్ లా ఏర్పడి బ్లాస్ట్ అయిందని తెలిపారు. చికిత్స చేసినప్పటికీ గ్యారెంటీ ఇవ్వలేదని చెప్పడంతో వెంటిలేటర్ అంబులెన్స్ పై హుటాహుటిన చెన్నై గ్రీమ్స్ రోడ్ లోని అపోలో ఆసుపత్రికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నా భార్య బతుకుతుంది అన్న ఆశ లేని స్థితిలో డాక్టర్ శ్రీనివాసన్ వైద్య బృందం ప్రాణ బిక్ష పెట్టారని ఆనందం వ్యక్తం చేస్తూ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పుడు తన భార్య ఎటువంటి ఇబ్బంది లేకుండా ఇంట్లోనూ, పొలంలోనూ అన్ని పనులు చేసుకుంటున్నదని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్ వైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**- పబ్లిక్ పరీక్షలకు 32,344 మంది విద్యార్థులు హాజరు: ఆర్ఐఓ**

**తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్:** జిల్లాలో నేడు జరుగుతున్న ఇంటర్మీడియెట్ ప్రథమ సంవత్సర పబ్లిక్ పరీక్షలు శనివారం ప్రశాంతంగా జరిగాయని, శనివారం రోజు జరిగిన పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 32,344 మంది విద్యార్థులు హాజరయ్యారని ఆర్ఐఓ జీవి.ప్రభాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లా వ్యాప్తంగా 86 జనరల్, 15 వొకేషనల్ కేంద్రాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లాంగ్వేజ్ పేపర్-1 పరీక్ష జరిగింది. ఈ పరీక్షకు జనరల్ 31,851 మంది, ఒకేషనల్లో 1,313 మంది మొత్తం 33,164 మంది విద్యార్థులు హాజరవ్వాల్సి ఉండగా జనరల్లో 720, ఒకేషనల్లో 100 మంది, మొత్తం 820 మంది పరీక్షకు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో త్రాగు నీటి వసతి, పోలీసు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాల ఏర్పాటుతో పర్యవేక్షణ, విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లేందుకు వీలుగా బస్సుల సౌకర్యం కల్పించామని ఆర్ఐఓ తెలిపారు.

# విజన్ ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు : ఎమ్మెల్యే థామస్

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** విజనరీ ఉన్న నాయకుడు, బడుగు బలహీనుల అభివృద్ధికి స్ఫూర్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అని గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు తామస్‌అన్నారు. శనివారం నియోజకవర్గ కేంద్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇవ్వడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపనలు, పెన్షన్ల పంపిణీ, స్టాల్స్ ల పరిశీలన అనంతరంతన ఏర్పాటుచేసిన ప్రజావేదికలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం తో సుపరిపాలన అందిస్తున్నారని, అవినీతి, అక్రమాలకు తావులేదన్నారు. ప్రతినెలా 1వ తేదీ పెన్షన్ అందిస్తున్నారని, సెలవు ఉన్న రోజులైతే ఒక రోజు ముందుగానే పెన్షన్ పంపిణీ చేస్తున్నారన్నారు. ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నియోజకవర్గంలో 46,725 మందికి పెన్షన్ అందిస్తున్నామని, అందుకు గాను రూ.18 కోట్లు ప్రభుత్వం ఖర్చు చేస్తున్నదని, రూ.40 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. నియోజకవర్గంలో చాలా శాతం పేద ప్రజలు, చదువుకున్న నిరుద్యోగులు ఉన్నారని, మామిడి, చెరుకు సాగు పై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గంగాధర నెల్లూరు లోని ఎస్ సి కాలనీ లో సమయం గడపడం చాలా సంతోషంగా ఉందని, బడుగు బలహీన వర్గానికి చెందిన ప్రజలు ముఖ్యమంత్రి ని తమ ఆరాధ్య దైవంగా



భావిస్తున్నారని, తమ గుండెల్లో పెట్టుకుంటారన్నారు అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి ఆయన ప్రస్తావిస్తూ తమ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత అధిక శాతం ఉన్నారని తచ్చూరు హైవే సమీపంలో ఉన్న కారణంగా పరిశ్రమల ఏర్పాటుకు అవకాశం ఉందని, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేయాలని సరియైన వైద్య సదుపాయాలు లేని కారణంగా సి ఎం సి వెళ్లాల్సి వస్తున్నదని, మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోతున్నారని, గంగాధర నెల్లూరులో 100 పడకల ఆసుపత్రి నిర్మించాలని, వెదురుకుప్పం, పాలసముద్రం, కార్వేటినగరం, పెనుమూరు మండలాలలో ఆసుపత్రి భవనాలను పూర్తి చేయాలని మామిడి బోర్డ్ ఏర్పాటు చేసి మామిడి రైతులను ఆదుకోవాలని కోరారు కృష్ణాపురం, ఎన్ టి ఆర్ జలాశయాలను అనుసంధానం చేసి నియోజకవర్గానికి తాగునీరు, సాగునీరు అందించాలని ముఖ్యమంత్రికి విన్నవించారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లా డుతూ జిల్లాలో ప్రతి నెలా దాదాపు 2లక్షల 66 వేల మందికి రూ.113 కోట్లు పంపిణీ చేస్తున్నామని, 2024 జూన్ నుండి ఇప్పటి వరకు రూ.1,100 కోట్లు పంపిణీ చేశామని ప్రతి నెలా ఒకటవ తేదీ పెన్షన్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఎం జి ఎన్ ఆర్ ఈ జి ఎస్, ఎం పి ల్యాడ్స్ ద్వారా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టామని, ముఖ్యమంత్రి విజన్ ప్లాన్ తో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తామన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు ఘన స్వాగతం

**– ఎమ్మెల్యే బొద్దెల వెంకట సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** జిడి నెల్లూరు పర్యటన నిమిత్తం రేణిగుంట ఎయిర్పోర్ట్ కు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సాదర స్వాగతం పలుకుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి ప్రసాదాలు అందజేశారు.

## గృహ విద్యుత్ అదనపు లోడు క్రమబద్ధీకరణకు రాయితీ

**–ఎపిఎస్ పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు**



**తిరుపతి(ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఎపిఎస్పిడిసిఎల్) పరిధిలో గృహ విద్యుత్ ఆదనపు లోడు క్రమబద్ధీకరణకు 50 రాయితీ కల్పిస్తున్నామని ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఎపిఇఆర్సి) ఆదేశాలకు అనుగుణంగా వినియోగదారులు తాము వినియోగిస్తున్న అదనపు విద్యుత్ లోడు క్రమబద్ధీకరణకు ఈ యేడాది మార్చి 1వతేదీ నుంచి జూన్ 30వ తేదీలోగా స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకున్నట్లయితే, ఆ అదనపు లోడు క్రమబద్ధీకరణకు వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తంలో 50 శాతం వరకు రాయితీ కల్పిస్తున్నట్లు తెలియజేశారు. ఈ రాయితీ సౌకర్యాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.





## పేదల బతుకుల్లో ప్రతినెల పింఛన్ పండుగ

**– ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** కూటమీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎన్నికల హామీని నెరవేరుస్తూ ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛను సొమ్ములతో పెదల బతుకుల్లో ప్రతినెల పండుగతో వాతావరణం నెలకొంటుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావు సంతోషం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద రావుతో కలిసి శనివారం చిత్తూరు నగర పాలక సంస్థలో పరిధిలో 8వ వార్డు శ్రీనివాస్ నగర్ లో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛను సొమ్ములను పంపిణీ చేశారు. అవ్వతాతలను ఆప్యాయంగా పలకరిస్తూ పింఛను సొమ్ములను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం రూ. 2వేల పింఛను రూ. 3వేలు చేయడానికి ఐదేళ్లు సమయం తీసుకుందని.. కానీ ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి రూ. 3వేల పింఛన్లు 4వేలకు పెంచడంతో పాటు మూడు నెలల బకాయిలను కలిపి అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి, సీఎం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. నాడు పేదల కష్టాలు తీర్చడానికి ఎన్టీ రామారావు పింఛను పథకాన్ని ప్రారంభిస్తే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశలవారీగా ఆ సొమ్మును పెంచుతూ ప్రజల కష్టాలు తీరుస్తున్నారన్నారు. పింఛను పంపిణీ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు భాగస్వామ్యం కావాలని, అప్పుడే ప్రభుత్వం చేస్తున్న మంచి పనులు ప్రజల్లోకి వెళ్తాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం రాష్ట్ర ప్రజలకు, అన్ని వర్గాలకు ఉపయోగపడేలా సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్లేలా బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలతో పాటు, ఇతర కార్యక్రమాలకు నిధులు కేటాయించి ఇచ్చిన మాటను నిలబెట్టుకునే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతోందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, కమిషనర్ పి నరసింహ ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, వి.సురేంద్ర కుమార్, స్థానిక నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.











## శంకు స్థాపనలు, స్టాల్స్‌ని పరిశీలించిన సీఎం చంద్రబాబు

**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** పెన్షన్ దార్ల కళ్ళల్లో ఆనందం కోసం రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు గంగాధర నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి లబ్ధిదారులకు పెన్షన్లను అందించేందుకు శనివారం గంగాధర నెల్లూరుకు చేరుకున్నారు. ఈ కార్యక్ర మంలో ముందుగా గంగాధర నెల్లూరులో జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. అందులో శాఖల ద్వారా చేపడుతున్న కార్యక్రమాలను ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వివరించడం జరిగింది. అలాగే ఇందులో ముందుగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా గంగాధర నెల్లూరు నియోజకవర్గంలో గ్రామీణ రహదారుల అభివృద్ధి పనుల నిర్మాణంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద రూ. 30.50 కోట్లతో పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అనంతరం వివిధ శాఖలచే ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి జీరో పావర్టీ స్టాల్ నందు జిల్లా నీటి యజమాన సంస్థ వారిచే హార్టికల్చర్ ప్లాంటేషన్ ఫారం పాండ్, స్త్రీ నిధి జీవనోపాధి రుణాలు, లక్ పతి దిది, ఉన్నతి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ వడ్డీ లేని రుణం, బ్యాంకు లింకేజీ– లబ్ధిదారు, బహుళ వ్యాపారవేత్త, ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకాలను, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇండ్ల పురోగతికి సంబంధించి వివరాలను ప్రదర్శించారు. అలాగే వ్యవసాయ, ఉద్యాన, పశు సంవర్ధక, పట్టు పరిశ్రమల శాఖల ఆధ్వర్యంలో పశువర్ధక శాఖ వారిచే పశు సంతతి పరిశీలన పథకం–రాష్ట్రీయ గోకుల్ మిషన్, వ్యవసాయ శాఖ చిత్తూరు వారిచే వ్యవసాయంలో డ్రోన్‌ల వినియోగం, వ్యవసాయంలో డ్రోనుల ఎకనామిక్స్, అధిక ప్రోటీన్ విలువలు గల వరి రకాలు, స్కిల్ ఆఫ్ డిజిటల్ శిక్షణ కార్యక్రమం ఉద్యానవన శాఖ వారిచే మట్టి అవసరం లేకుండా కేవలం పోషకాలు కలిపిన నీటితో రక్షణ, వాతావరణ పరిస్థితి పంటల సాగు చేయడం, మామిడి ప్రత్యామ్నాయ పంటలు మామిడి సమగ్ర సస్య సంరక్షణ తోపాటు పట్టు పరిశ్రమ శాఖ వారిచే పట్టు సాగులో సిరి సంపదలు మీ సొంతం, పట్టు పరిశ్రమల శాఖ ద్వారా మల్బరీ రైతులకు ఇవ్వబడుతున్న ఆర్థిక ప్రోత్సాహకాలు గురించి వివరించారు.గ్లోబల్ బెస్ట్ లాజిస్టిక్స్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్, నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా జిల్లాలో ఏర్పాటు చేసిన రోడ్ల మరమ్మత్తు కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు ప్రదర్శించారు. ప్రోడక్ట్ పర్ఫెక్షన్ స్టాల్ నందుడిఆర్డిఏ వారిచే తెల్ల జిల్లేడుతో చేసిన బొమ్మలను, టెర్రికోట టాయ్స్, వ్యవసాయ శాఖ వారిచే చెరుకులో విలువ జోడింపు, మామిడి పంటకూర అంతర యజమాన్యం ప్యాక్ హౌసులు కలెక్షన్ సెంటర్లు, పండు కవర్లు మామిడి, మామిడి– కొమ్మల కత్తిరింపులు, పునరుద్ధరణ, మామిడి ఎగు మతులు, పశుగణాభివృద్ధి సంస్థ వారిచే పశు సంతతి పరిశీలన పథకం– రాష్ట్రీయ గోకుల్ మిషన్ గురించి ముఖ్యమంత్రికి వివరించారు. పీఎం విశ్వకర్మ యోజన జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా చేపట్టిన కార్యక్రమాల వివరాలను వివరించారు. కంప్యూటర్ ఎంబ్రాయిడింగ్ ద్వారా ముఖ్యమంత్రి ఫొటోను సిద్ధం చేసిన జీడి నెల్లూరు మండలం మారేడుపల్లికి చెందిన అమృతను ముఖ్యమంత్రి అభినందించారు. పాపులేషన్ మేనేజ్మెంట్ హెచ్‌ఆర్‌డి స్టాల్ నందు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ద్వారా 20 మంది వికలాంగులకు 20 ల్యాప్‌టాప్‌లు, రూ. 1.45 లక్షలు విలువగల రెండుస్కూటర్లు పంపిణీ చేసారు. ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛఆంధ్ర – స్వర్ణఆంధ్ర కార్యక్రమం, ఒక అడుగు ముందు స్వచ్ఛత వైపు అనే అంశం, ఎన్‌సిడి–ఐసిఎంఆర్ ప్రాజక్ట్, జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారు క్రీడా సదుపాయాలు గురించి ముఖ్యమంత్రికి వివరించారు. పాపులేషన్ ఎం.జి.ఎం.టి అండ్ హెచ్ ఆర్ డి స్టాల్ నందు సమగ్ర శిక్ష అభియాన్ మరియు విద్యాశాఖ వారిచే జ్ఞాన జ్యోతి ఎఫ్ ఎల్ ఎన్120 రోజులుమూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల ప్రీ ప్రైమరీ పిల్లల సమగ్రాభివృద్ధి కోసం 2,385 అంగన్వాడి టీచర్లకు ఉత్తమ శిక్షణ ఇవ్వడం జరిగిందని, జ్ఞాన ప్రకాష్ ఎఫ్‌ఎల్‌ఎన్ 60 రోజుల ఆ రెండు సంవత్సరాల లోపు 1, 2 తరగతుల విద్యార్థుల సమగ్రాభివృద్ధి కోసం 1,473 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ శిక్షణ ఇవ్వడం జరిగిందని వాటితోపాటు టీచింగ్ అట్ రైట్ లెవెల్ 3, 4, 5 తరగతుల విద్యార్థుల స్థాయికి తగ్గ ఉత్తమ బోధన కోసం 3,309 మంది ఉపాధ్యాయులుకు ఉత్తమ శిక్షణ ఇవ్వడం జరిగిందని, తల్లికి వందనం, మెగా డీఎస్సీ, వయోజన విద్య ద్వారా ఉల్లాస్ కార్యక్రమం గురించి ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం వాటర్ సెక్యూరిటీ స్టాల్స్ నందు ఉద్యానవన శాఖ, గ్రౌండ్ వాటర్, వాటర్ ఆడిట్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాటు చేసిన డ్రిప్పు పద్ధతికి స్వయం చాలక సాగు విధానం అనుసంధానించడం, గండికోట కండలేరు ద్వారా పూర్వ చిత్తూరు జిల్లాకు సమగ్ర రక్షణ నీటి సరఫరా పథకం, నీటి పరవాహక ప్రాంతం పరిరక్షణ పద్ధతులలో భూసార పరిరక్షణ, భూగర్భ జలాల పరిరక్షణ, రీఛార్జ్ గుంట, కందకాల గురించి వివరించడం జరిగింది. స్వచ్ఛ ఆంధ్ర స్టాల్ నందు పంచాయతీరాజ్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, వర్మీ కంపోస్ట్ విక్రయ కేంద్రం, వర్మీ కంపోస్ట్ ఎరువు వాడకం వల్ల లాభాలు గురించి వివరించారు. అలాగే కాస్ట్ ఆప్ట్ మేజషన్ ఎమర్జెన్సీ అండ్ ఫ్యూయల్ స్థల నందు ప్రధానమంత్రి సూర్య యోజన పథకం ద్వారా గ్రిడ్జ్ కనెక్టెడ్ సోలార్ రూఫ్ టాప్ నెట్ మీటర్ ఇన్ సిస్టం సోలార్ ఉచిత విద్యుత్ పథకాలు కింద జగజీవన్ జ్యోతి పథకం, గోల్డ్ స్మిత్, హ్యాండ్ లూమ్స్ పథకాల గురించి వివరించారు. అనంతరం ఉద్యానవన శాఖ ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ నీటి సాగు పథకం కింద రూ. 4 కోట్ల 20 లక్షలు జీడి నెల్లూరు నియోజకవర్గానికి సంబంధించి 704 మంది లబ్ధిదారులకు 567 హెక్టార్లకు సంబంధించిన బిందు తుంపర్ల సేద్యం పరికరాలను ముఖ్యమంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు అలాగే ప్రభుత్వ విప్ జీడి నెల్లూరు ఎమ్మెల్యే డా .వి.ఎం.థామస్ నిధులతో ఒక్కొక్కటి రూ. 3.50 లక్షల విలువజేసే 8 ఆటోలను లబ్ధిదారులకు సీఎం చేతులు మీదుగా పంపిణీ చేశారు కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, అనంతపురం రేయింజ్ డిఐజి షిమోషీ బాజ్ భాయ్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ల ప్రసాద్ రావు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి.యం థామస్, ఎమ్మెల్యేలు పలమనేరు, చిత్తూరు, నగరి, పూతలపట్టు యన్.అమరనాద్ రెడ్డి, గురజాల జగన్‌మోహన్, బాను ప్రకాష్, మురళీమోహన్ తిరుపతి తిరుమల దేవస్థానం పాలకమండలి అధ్యక్షుడు బిఆర్. నాయుడు, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, కడ, పిడి వికాస్ మర్మత్, డి ఎఫ్ ఓ.భరణి,అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ, టిడిపి జిల్లా అధ్యక్షుడు సి ఆర్.రాజన్, జిల్లా బి జె పి అధ్యక్షుడు జగదీశ్వర్ నాయుడు, మాజీ ఎమ్మెల్సీ రాజా సింహులు,మాజీ ఎమ్మెల్యే సి.కె.బాబు ఏఎస్ మనోహర్, గాంధీ, పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి చల్లా రామచంద్రా రెడ్డి జనసేన బిజెపి నాయకులు పాల్గొన్నారు.












# వన వేణుగోపాలస్వామికి అభిషేక పూజలు



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: మండలంలోని దేవర గుడిపల్లి-ఆడారెడ్డిపల్లి గ్రామ సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాల స్వామికి శనివారం పాలాభిషేకంతో పాటు అభిషేక పూజలు పూజలుఅత్యంత వైభవంగా జరిగాయి. వన వేణుగోపాల స్వామిని ప్రత్యేకంగా అలంకరించిపూజలు చేశారు. భక్తులు అభిషేక పూజలు చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది.

# మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 95.22 శాతం పంపిణీ



కార్వేటినగరం మేజర్‌న్యూస్: మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ 95.22% పంపిణీ చేసినట్లు ఎంపీడీవో చంద్రమౌళి తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం6 గంటల వరకు పంపిణీ చేసినట్లు తెలిపారు. మిగిలిన వారికి సోమవారం పంపిణీ చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజా ప్రతినిధులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్ మీడియట్ పరీక్షలు ప్రారంభం



నగరి, మేజర్‌న్యూస్: ఇంటర్ మీడియట్ మెదటి సంవత్సరం పరీక్షలు ప్రారంభమైనది,నేటి నుండి ఈ నెల 13 వ తేదీ వరకు ముగయ నుంది, ఈ పరీక్ష కు సంబంధించిన విద్యార్ధి విద్యార్థినిలు తెలుగు, హిందీ, సంస్కృతం, ఉర్దూ, తమిళం, మొత్తం14480 మందికి గాను 13794 మంది పరీక్షకు హాజరయ్యారు మిగిలిన 636 మంది పరీక్ష రాయనివారు, అలాగే వృత్తి విద్యా కోర్సుకుగాను పరీక్ష కు సంబంధించిన విద్యార్థి విద్యార్థినిలు మొత్తం 2085 మందికిగాను 1885 మంది పరీక్షకు హాజరయ్యారు. మిగిలిన 203 మంది పరీక్ష రాయనివారని ఇంటర్ మీడియేట్ అధికారి సయ్యద్ మౌళ తెలిపారు.

# యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీసెస్ డ్రమ్స్ విరాళం



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ఆర్‌పిబిఎస్ బాయ్స్ పాఠశాలలో నేషనల్ క్యాడెట్ క్రాప్స్ ఎన్ సిసి విద్యార్ధిని విద్యార్థులకు డ్రమ్స్ అతిథులు విచ్చేయున్నప్పుడు మ్రోగించే డ్రమ్స్ శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా సంస్థ కోశాధికారి నారాయణ మాట్లాడుతూ యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ శ్రీకాళహస్తి పట్టణం, పరిసర ప్రాంతాలలో విద్యా, వైద్యం, ఇతర మౌలిక వసతులు కల్పనలో ఎస్ సంస్థ ముందంజలో ఉంటుందని దీనిలో భాగంగా పాఠశాల ఎన్ సిసి మాస్టర్ వెంకట ముని, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి అభ్యర్ధన మేరకు అదేవిధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఎన్ సిసి విద్యార్థులు దేవస్థానం నందు చేసిన సేవలను గుర్తించి వీరికి ఈ డ్రమ్స్ ను అందించడం జరిగిందని తెలియజేశారు. అనంతరం సంస్థ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ అభిలాష్ మాట్లాడుతూ పిల్లలు బాగా చదువుకోవాలని ఉన్నత స్థానాలకు వెళ్లాలని, మీరు కూడా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ సభ్యులు ముఖేష్, చంద్రకాంత్, ప్రదీప్ కుమార్ ఉపాధ్యాయులు, పీడీలు శ్రీనివాసులు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 6వ తేదీ నుంచి 16వ తేదీ వరకు కళ్యాణ వేంకటేశ్వర స్వామి సాలకట్ల బ్రహ్మోత్సవాలు



పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణ పరిధిలోని కోనేటి వద్ద వెలిసిన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నందు శనివారం టెంపుల్ ఇన్‌స్పెక్టర్ మునీంద్ర బాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గోడ పత్రికలు, కరపత్రాలు ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచారి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానం వారిచే సాలకట్ల బ్రహ్మోత్సవాలను ఈనెల 6తేదీ నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ బ్రహ్మోత్సవాలకు మండలంలో నలుమూల నుండి భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. ఈ సమావేశంలో క్రాంతి స్వామి, చంగప్ప రామనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా ఫ్యాక్టరీలను తనిఖీ చేసిన ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిబ్బంది



తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: తిరుపతి రూరల్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం తిరుపతి రూరల్ సిబ్బందితో కలిసి రేణిగుంట మండలం, గాజుల మండ్య ఎస్టేట్లో ఉన్న ఫార్మా ఫ్యాక్టరీలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈనెల మార్చి 31వ తేదీ లోపు లైసెన్సులు రెన్యూవల్ చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపర్డెంట్ నాగ మల్లేశ్వర రెడ్డి, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపర్డెంట్ వాసు దేవ చౌదరి, ఇన్స్పెక్టర్ నరసా నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ కవీశ్వర నాయుడు, సబ్ ఇన్స్పెక్టర్ అంజలి ప్రసన్న సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్ధిదారుల కళ్ళలో ఆనందం కోసమే సీఎం ఇళ్ల వద్దకే పెన్షన్ల పంపిణీ

- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి
- 32 వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి...



చిత్తూర్‌బ్యూరో, మేజర్‌న్యూస్: వృద్ధ, వితంతు, వికలాంగుల కళ్ళల్లో అమితానందాన్ని చూడటం కోసమే కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెన్షన్లను లబ్ధిదారుల ఎన్టీఆర్ భరోసా ను ఇండ్ల వద్దకే వెళ్లి అందిస్తున్నారని అందులో భాగంగా శనివారం చిత్తూరు జిల్లా లోని గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు అందించామన్నారు. అడుగుజాడల్లో చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆదేశాలతో నగర పాలక సంస్థ కమిషనర్ నరసింహ ప్రసాద్ పర్యవేక్షణలో ఇంటింటా పెన్షన్ పండుగను నిర్వహిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి, 32వ డివిజన్ టిడిపి నాయకురాలు హేమావతి పేర్కొన్నారు. శనివారం 32వ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో పెన్షన్లను సచివాలయ కార్యదర్శులతో కలిసి లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా హేమావతి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఓ విజన్ ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కంకణ బద్ధులై రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తున్నారని అన్నారు. పార్టీలకు అతీతంగా రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళుతున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేని ప్రతిపక్షం హోదా లేకపోయినా వైకాపా నాయకులు అర్ధరహితమైన ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అలాగే శుక్రవారం విడుదల చేసిన బడ్జెట్ ద్వారా రాష్ట్రం ఇక అభివృద్ధి వైపుకు పరుగులు తీయడం ఖాయమన్నారు బీసీల సంక్షేమం కోసం 1000 కోట్ల రూపాయల బడ్జెట్ను కేటాయించి వారిని ఆర్థికంగా ఎదగడం కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ బీసీ లందరూ స్వాగతిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ ను అందిపుచ్చుకున్న చిత్తూరు డైనమిక్ శాసనసభ్యులు గురజాల జగన్మోహన్ నియోజకవర్గ పరిధిలో పెన్షన్లను అందుకుంటున్న లబ్ధిదారులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందించాలని ఆదేశించడంతో ఆయన ఆదేశానుసారం పెన్షన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందిస్తున్నామన్నారు. చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి పై చిత్తూరు శాసనసభ్యులు అసెంబ్లీలో గలమెత్తి చిత్తూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిధులను కేటాయించమని ప్రసంగించడం జరిగిందని గురజాల జగన్ మోహన్ కోరికను ప్రభుత్వం అంగీకరించి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో ఎంతో మంది శాసనసభ్యులు చిత్తూరు నియోజకవర్గాన్ని పాలించిన కనీసం నియోజకవర్గానికి సంబంధించిన అభివృద్ధి పై ప్రసంగించేందుకు ముందుకు రాలేక పోయారని కూడా తెలిపారు. 32 వ డివిజన్ పరిధిలో ప్రతినెల మొదటి రోజే 90% పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామన్నారు. ఈ పెన్షన్ల డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో వార్డ్ అడ్మిన్ కార్యదర్శి యోగేశ్వర్, మహిళ పోలీస్ తేజ వార్డు కార్యదర్శులు కిషోర్,మోహన్, షాహినూర్, హారిక, దుర్గ, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా బడ్జెట్

- టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్

పుంగనూరు, మేజర్ న్యూస్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై శనివారం టిడిపి సీనియర్ నాయకులు మధుసూదన్ రాయల్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాడితప్పిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుతూ ప్రజలు కోరుకున్న అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని రూపొందించిన బడ్జెట్ అని అభివర్ణించారు. ప్రతిపక్షాలు నిన్నటి వరకు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఎక్కడా అంటూ ప్రశ్నించారని.. వారి నోళ్లు మూయించే విధంగా బడ్జెట్ లో నిధులు కేటాయించారన్నారు. రాష్ట్రంలో కీలకంగా ఉన్న వ్యవసాయానికి పెద్ద పీట వేయడం హర్షణీయమన్నారు. రూ. 48,340 కోట్లతో వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టడం.. వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ.13,487 కోట్లు కేటాయించడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. బీసీ సంక్షేమానికి రూ.47,456 కోట్లు, ఆదరణ పథకం కోసం రూ.1000 కోట్లు ,మైనార్టీ సంక్షేమానికి 5434 కోట్లుకేటాయించడంశుభపరిణామమన్నారు. గత ఐదేళ్లుగా బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని.. అసలు రుణాలు ఎలా ఉన్నాయో కూడా బీసీలు చూడలేదన్నారు. పోలవరం, అమరావతి వంటి అభివృద్ధి కార్యక్రమాలకు, గృహ నిర్మాణం, రోడ్ల నిర్మాణాలకు బడ్జెట్ కేటాయింపులు చేస్తూనే.. పేద, మధ్య తరగతి వర్గాలకు మేలు చేసే విధంగా కేటాయింపులు చేశారన్నారుఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ హామీలు కూడా ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ



పాకాల, మేజర్‌న్యూస్: భర్త చనిపోయి మరుసటి నెలకే వచ్చిన టువంటి భార్యకు పెన్షన్ కావలి వారిపల్లి పంచాయతీలో అందించారు. అచ్చమ్మ అగ్రహా రంలో భర్త చనిపోయిన ఒక నెలకే భార్యకు పెన్షన్ ఇది మంచి ప్రభుత్వం అనడానికి నిదర్శనం బి గురుస్వామి నాయుడు చనిపోయిన తర్వాత భార్య భారతికి కొత్త పెన్షన్ శనివారం ఇప్పించడం జరిగింది. భారతమ్మ నారా చంద్రబాబు నాయుడుకి పులివర్తి నానికి ధన్యవాదాలు తెలిపారు. భర్తను తలుచుకొని మనోవేదనకు గురైంది ఈ పెన్షన్ డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు క్రిష్ణమనేని సావిత్రి. బొల్లినేని మహేష్. బషీర, రూపేష్, లక్ష్మీపతి, అంజిత్, జగదీష్, అనిల్, హైమా, రాము పాల్గొన్నారు.

# బాధ్యతగా భరోసా పెన్షన్ల పంపిణీ



తిరుపతి రూరల్, మేజర్‌న్యూస్: రూరల్ మండలంలోని తమ్మల గుంట పంచాయతీ నందు శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమం తుమ్మలగుంట పంచాయతీ అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బాధ్యతగా నిర్వహించి పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుమ్మలగుంట టీడీపి గ్రామ కమిటీ అధ్యక్షులు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఆర్గనైజింగ్ సెక్రెటరీ బిరుదాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం తద్వారా నిరుపేద వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు పెన్షన్ పంపిణీ చేసి వారికి అండగా నిలవడం తెలుగుదేశం పార్టీకే సాధ్యమని ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనటం సంతోషంగా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిరుపేదలకు, మధ్యతరగతి ప్రజలకు పెద్దపీట వేశారని ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజలంతా కూటమివైపే ఉన్నారని పేదల పక్షాన నిలుస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలంతా మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. తుమ్మలగుంట పంచాయతీ పరిధి లోని పెన్షన్ లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఉదయం 7 గంటల నుంచి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.

# నాటు సారా తయారీ విధానం చట్టా వ్యతిరేకం

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది శ్రీకాళహస్తి రూరల్ మండలం మేలచూర్ గ్రామంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామంలో అక్రమ నాటు సారాయి తయారీ విధానాన్ని నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగింది. గ్రామంలో గ్రామాధికారులు. ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అక్రమ నాటు సారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీ దారులను సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసుదేవ చౌదరి. అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి, లావణ్య ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీకాళహస్తి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి మరియు సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్,సర్పంచ్, ఫారెస్ట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

కార్వేటినగరం మేజర్‌న్యూస్: కార్వేటి నగరంలో ఉన్న రాజా కుమార్ స్వామి రాజా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగింది. ఈ పరీక్షలకు 340 మంది హాజరు కావలసి ఉండగా 36 మంది గైరాజ్హాలైనట్లు చీఫ్ స్వరూపారాని తెలిపారు. డిపార్టెంట్ అధికారిగా బ్రహ్మానందం పరీక్షా కేంద్రాల వద్ద 144వ సెక్షన్ అమలులో ఉన్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

## - పేటలో పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయశ్రీ

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేట పురపాలక సంఘం పరిధిలో సాయి నగర్ గిరిజన కాలినీలో శనివారం సూళ్లూరుపేట నియోజక వర్గ ఎమ్మెల్యే డా. ఎన్. విజయశ్రీ చేతుల మీదుగా పేదలకు ఎన్టీఆర్. భరోసా సామాజిక పించన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ముఖ్య మంత్రి వారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చి న సూపర్ 6 పథకాలను అమలు చేస్తూ 3 వేలకు ఉన్న వృద్ధులకు పించను. 4 వేలకు అదే విధంగా వికలాంగులకు 6వేలు. నూటికి నూరు శాతం ఉన్న వికలాంగులకు 15 వేలు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అదే విధంగా పేదలకు 'సంవత్సరానికి 3 సివిండర్లు ఉచితంగా ఇవ్వడం జరిగి ంది. అంతే కాకుండా ఈ బడ్జెట్లో ముఖ్య మంత్రి రైతులకు రైతు బరోసా. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్న ప్రతి ఒక్కరికి తల్లికి వందనం క్రింద 15 వేల చొప్పున ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల అభివృద్ధి కోసం పని చేస్తూ ప్రజల మన్ననలను పొందుతూ ముందుకు సాగు తున్నారు. ఇందులో భాగంగా ఆ కాలనీలొ ఉన్న సమస్య లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో ఆమె సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యల ను పరిస్కరించడం జరుగుతుందని వాళ్ళకు హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషన్ ర్ చిన్నయ్య, తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు .ఎ. రమేష్, మచ్చా మాదవ నాయుడు, తదితరులు పాలొన్నారు.





### ప్రజా సమస్యల పరిస్కారమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే డా. ఎన్. విజయశ్రీ

**సూళ్లూరుపేట రూరల్, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజిక వర్గం ఎమ్మెల్యే డా. ఎన్. విజయశ్రీ క్యాంప్ కార్యాలయంలో శనివారం ప్రజా సమస్యల పురస్కార వేదిక ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎమ్మెల్యేకి వినతి పత్రాలు సమర్పించారు. ఇందులో భాగంగా మంగళం పాడు గ్రామానికి చెందిన సతీష్ గత ప్రభుత్వంలో హైస్కూల్ ప్రాంగణంలో నిర్మించిన ప్రహరి గోడ పడిపోవడంతో ఊర్లో పశు వులు చేరి గందర గోళం చేస్తన్నా యని దీంతో పిల్లలు ఇబ్బందులు పడుతున్నారని కాబట్టి ప్రహరి గొడను నిర్మించాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత అధికారికి పార్వడ్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ముఖ్య మంత్రి ఆదేశాల మేరకు శనివారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసు కొని వాటిని పరిస్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఎ. రమేష్, మాధవ నాయుడు, రాజసులోచనమ్మ, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు సాధించాలి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్కే వీవీ పేట పంచాయతీలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సరస్వతి పూజ వీడ్కోలు సమావేశం ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సర్పంచి దివ్య మాట్లాడుతూ రానున్న పదవ తరగతి పరీక్షల్లో 100% ఫలితాలు సాధించాలని తెలిపారు. గత సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో మొదటి మూడు ర్యాంకు సాధించిన సత్య ,చైతన్య, జయచంద్ర, నగదు బహుమతి అందజేశారు. జై భీమ్ సేవా సంస్థ విద్యార్థి విద్యార్థులకు గుడ్ లక్ ప్యాకెట్లు పరీక్షా సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులు గ్రామస్తులు పూర్వ విద్యార్థులు విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పాఠశాలకు ఇన్వర్టర్ బహుకరించారు.

## ఉద్యాన శాఖ ద్వారా సబ్సిడిపై మామిడి కవర్లు



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** ఉద్యాన శాఖ ద్వారా రైతులకు 50 శాతం సబ్సిడీతో మామిడి పండ్లు కవర్లు ఇవ్వడం జరుగుతోందని ఉద్యాన అధికారి వరప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. సబ్సిడితో రూ.2 కే మామిడి కవర్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మామిడి పంటలో కాయలకు కవర్లు కట్టడం వలన కాయ నాణ్యత పెరిగి, కాయలపై చీడ,పీడల ఉధృతి తగ్గి మామిడి కాయలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండే అవకాశం ఉందన్నారు. మామిడి కవర్లు కావలసిన రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రం వద్ద లేదా పుంగనూరు ఉద్యాన అధికారి వద్ద నమోదు చేసుకొని కవర్లు పొందాలన్నారు. గరిష్టంగా హెక్టారుకు 10000 కవర్లు ఇవ్వడం జరుగుతుందని ఉద్యాన అధికారి పేర్కొన్నారు.

## పశువులకు సకాలంలో టీకాలు వేయిద్దాం.. వ్యాధులను నిర్మూలిద్దాం



**చౌడపల్లి రూరల్ మేజర్‌న్యూస్:** పశువులకు సకాలంలో టీకాలు వేయించి వ్యాధులను నిర్మూలిద్దామని మండల పశు వైద్యాధికారి పవన్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా ఈనెల ఒకటి నుంచి 30 వరకు మండల వ్యాప్తంగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకా లు కార్యక్రమం గ్రూప్ ఎల్లోసిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరిం చారు. మండలంలోని రైతులందరూ సకాలంలో టీకాలు వేయించుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి చెందేలా చూసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మండలంలోని పశువైద్య కేంద్రాల గ్రామీణ పశువైద్య కేంద్రాల రైతు సేవ కేంద్రాల పశుసంవర్ధక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వితంతువు పెన్షన్ పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మటార్లపల్లి గ్రామంలో నూతన వితంతువు పెన్షన్ పంపిణీ చేసినట్టు స్థానిక టిడిపి నాయకులు తెలిపారు. కుప్పం నియోజకవర్గ ఐ.టీడీపీ ఉపాధ్యక్షులు ఇ.ఆర్.బి. బాలాజీ చేతుల మీదగా పెన్షన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వయోవృద్ధులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు, దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారికీ ఆర్థిక భరోసా కల్పిస్తూ ఎన్టీఆర్ భరోసా పథకాన్ని తీసుకువచ్చినట్టు తెలిపారు. ఇందులో భాగంగా తమ గ్రామ పరిధిలో వితంతు పెన్షన్ నూతనంగా అందజేయడం జరిగిందన్నారు. మొదటి మాసం పెన్షన్ అందుకున్న మహిళ తనకు పెన్షన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు, సహకరించిన స్థానిక టిడిపి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుప్పం నియోజకవర్గ ఐ.టీడీపీ ఉపాధ్యక్షులు ఇ.ఆర్.బి. బాలాజీ, పంచాయతీ అధ్యక్షులు మురళి, ప్రభు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడ లేనివిధంగా రాష్ట్రంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

### - జిల్లా ఇన్చార్జి మంత్రి, రవాణా శాఖ మండిపల్లి మంత్రి రాంప్రసాద్ రెడ్డి



**చిత్తూరు బ్యూరో, మేజర్‌న్యూస్:** దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఆంధ్ర రాష్ట్రంలో పింఛన్ల పంపిణీ చేస్తున్నాము అని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంగాధర నెల్లూరు పర్యటనలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా ఫించను పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రజావేదిక సమావేశంలో మంత్రి మాట్లాడుతూసాధారణ దేశంలో ఎక్కడి లేని విధంగా మన ఆంధ్ర రాష్ట్రంలో పెన్షన్ల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు అలాగే కుటుంబానికి సంవత్సరం కాలంలో అవసరమయ్యే మూడు సిలిండర్లు కూటమి ప్రభుత్వం అందిస్తుంది. ఇది మహిళా మూర్తులు గమనించాల్సిన విషయం.గత ప్రభుత్వంలో మన ఇంటి బాత్రూం కట్టుకోవాలి అంటేనే ఇసుక దొరకని దుస్థితి అన్నారు. పక్క రాష్ట్రాలకు మాత్రం యదేచ్ఛగా ఇసుక రవాణా సాగింది అని తెలిపారు. -ప్రస్తుతం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎందరో సామాన్యులు గ్రామాల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. అలాగే మెగా డిఎస్సీ ద్వారా 16వేల ఉద్యోగాల రూపకల్పనకు నాంది పలికారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యా ధరి తదితరులు పాల్గొన్నారు.

## స్వంత వాహనాలను టాక్సీలుగా వాడితే కఠిన చర్యలు

### - జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీ మోహన్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి రవాణా శాఖ అధికారి కార్యా లయంలో టాక్సీ క్యాబ్ వాహన డ్రైవర్లు, యజమానులతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. గత 14 రోజులుగా ఉబర్ సంస్థ కింద ఉన్న టాక్సీ క్యాబ్ డ్రైవర్లు వారు ఎదుర్కొన్న సమస్యల్ని రవాణా శాఖ అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. వాహనమునకు తగినంత కిరాయి రావడంలేదని ముఖ్యంగా తిరుపతి విమానాశ్రయం లో పార్కింగ్ వసతి కల్పించడం లేదని తెలియచేశారు. ఒక్కోసారి ఉబర్‌లో రవాణా వాహనం బుకింగ్ చేసుకున్నప్పటికీ స్వంత వాహనాలు కూడా ప్రయాణ నిమిత్తం ఉపయోగిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా అధికారి కొర్రపాటి మురళీ మోహన్ మాట్లాడుతూ సొంత వాహనాలు టాక్సీగా వినియోగించే వాహదా రులపై కఠిన చర్యలు తీసుకుంటామని, అటువంటి వాహనాలను స్వాధీన చేసుకుంటామన్నారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గతంలో అటువంటి వాహనాలపై కేసులు నమోదు చేశామన్నారు. తమిళనాడు సరిహద్దుల్లో చెక్‌పోస్ట్ లేని కార ణంగా ఆ రాష్ట్రం నుండి పన్ను చెల్లించకుండా వచ్చే వాహనాల సంఖ్య నానాటికి పెరుగుతోందని, వాటిని నియంత్రించడానికి నిత్యం తనిఖీలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోటోరోహణలో తనిఖీ అధికారి అతికానాజ్, పరిపాలనాధికారి విజయ ప్రశాంతి, ఉబర్ వాహన యాజమాన్య కమిటీ సభ్యులు రమేష్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, మురళి, ఎల్లయ్య, మధుసూదన్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ఆర్టీసీకి మహాశివరాత్రి ఆదాయం రూ.55.45 లక్షలు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీ శ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా ఆర్టీసీకి మూడు రోజుల్లో 55.45లక్షలు ఆదాయం వచ్చినట్లు శ్రీకాళహస్తి డిపో మేనేజరు టి.మునిచంద్రయ్య తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకట న విడుదల చేశారు. ఈ ఏడాది మహాశివరాత్రి, రథోత్సవం, కల్యాణో త్సవం సందర్భంగా శ్రీకాళహస్తి డిపోకు చెందిన ఆర్టీసీ 1.24లక్షల కిలోమీటర్ల దూరం నడిపామన్నారు. గత ఏడాది మహాశివరాత్రి సందర్భంగా 1.04లక్షల కిలోమీటర్లు దూరం నడిపి... రూ.50.37 లక్షల ఆదాయం సంపాదించినట్లు మేనేజరు మునిచంద్రయ్య ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ఏడాది కంటే ఈ ఏడాది 20,320 కిలోమీటర్లు ఎక్కువగా నడిపి రూ.5.08 లక్షలు ఆదాయాన్ని అదనంగా సంపాదించామన్నారు. ఇందుకు సహకరించిన శ్రీకాళహస్తి ఆర్టీసీ డిపో సిబ్బందికి మునిచంద్రయ్య కృతజ్ఞతలు తెలియచేశారు.

## బాస్కెట్ బాల్ క్రీడాకారిణికి ఘన సన్మానం



**బంగారుపాళ్యం, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువు తున్న ఎస్. జాస్మిన్ బాస్కెట్ బాల్ రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపి కయి జాతీయస్థాయిలో పాల్గొని వచ్చిన సందర్భంగా ముస్లిం ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ అహ్మద్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా షేక్ ఫిరోజ్ అహ్మద్ మాట్లాడుతూ మండలానికి చెందిన ముస్లిం అమ్మాయి ఇంతటి ఘనత సాధించడం మన మండలానికి గర్వకారణమని కొనియాడారు. ఈసందర్భంగా ముస్లిం ఐక్యవేదిక జాస్మిన్ కు సన్మానంతో పాటు పదివేల రూపాయల నగదుతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్యవేదిక రాష్ట్ర అధికార ప్రతినిధి షౌకత్,రాష్ట్ర సమన్వయకర్త రషీద్, పూతలపట్టు నియోజకవర్గం అధ్యక్షుడు కాజా, గౌరవాధ్యక్షుడు రహీం తదితరులు పాల్గొన్నారు.

# గత పాలకులు అడవి పందుల్లా రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు

(మొదటిపేజీ తరువాయి)

రాబోతున్నాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు.

**పింఛన్ల పంపిణీతో పేదల కళ్లలో ఆనందం...** మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ.33వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ.10వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్కైన వారికి రూ.15వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 10 గంటలకే 80 శాతం పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.

**సూపర్ సిక్స్‌తో పేదల జీవితాల్లో వెలుగులు...** పేదల జీవితాల్లో వెలుగు రావాలి. వారు ఆనందంగా ఉంటే చూడాలన్నదే నా కోరిక. గత ప్రభుత్వ పాలన చూశాం.



రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. అడవి పందుల్లో తిన్నంత తిని నాశనం చేసి పోయారు. నాలుగో సారి ముఖ్యమంత్రి అయిన నాకే ఏమీ అర్ధం కాలేదు. ఒక్కో అడుగు ముందుకు వేస్తున్నాం, అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాం. గత ప్రభుత్వం పెట్టిన రూ.24 వేల కోట్ల బకాయిలు తీర్చాం. గతంలో ఎన్నడూ లేని విధంగా 9 నెలల్లోనే 12.92 శాతం వృద్ధి రేటు సాధించాం. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం లక్ష్యంగా రూ.3లక్షల కోట్లతో బడ్జెట్ తెచ్చాం. ఈ ఏడాది జూన్ నాటికి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేసి పోస్టింగులు ఇస్తాం. మే నెలలో తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు పిల్లలు ఉంటే అందరికి రూ.15 వేలు జమ చేస్తాం. అన్నదాత సుఖీభవ కింద అర్హులైన ప్రతి రైతుకూ ఏటా రూ.20వేలు ఇస్తాం. మత్స్యకారులకు రూ. 20వేలు ఆర్థిక సాయం అందిస్తాము. రూ.5కే అన్న క్యాంటీన్ల ద్వారా పేదలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నాం. ఇప్పటికే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం.

**పీ4తో పేదరిక నిర్మూలన...** పేదరిక నిర్మూలన లక్ష్యంగా ఈనెల 30వ తేదీ ఉగాది నుంచి పీ4కు శ్రీకారం చుట్టబోతోన్నాం. పేదరిక నిర్మూలన విషయంలో ప్రజల అభిప్రాయాలు, ఆలోచనలను తీసుకుని 4 విధానాన్ని అమలు చేస్తాం. ఆర్థికంగా అగ్రస్థానంలో ఉన్న 10శాతం మంది, అట్టడుగున ఉన్న 20శాతం మందికి చేయూతను ఇవ్వడం ద్వారా పేదలకు ఆర్థికంగా బలోపేతం చేయవచ్చు. వైసీపీ తప్పుడు విధానాలతో రాష్ట్రాన్ని దోచుకుతింటే ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రతి ఒక్క రూపాయి పేదలకు ఖర్చు చేస్తోంది . నేను చెత్త నుంచి సంపద తయారుచేస్తే గత పాలకులు చెత్త మీద పన్ను వేశారే కానీ ఇంటి ముందు చెత్త తీయలేదు. గత ఐదేళ్లలో ఒక్క గ్రామంలోనూ సిమెంటు రోడ్డు వేయలేదు. గోకులాలూ నేను కట్టించినవే. 9నెలల్లో 20 వేల కిలోమీటర్లు రోడ్ల మరమ్మతులు చేసి గుంతలు పూడ్చాం. ఇప్పుడిప్పుడే నిలదొక్కుకుంటున్నాం. ప్రజలు మెచ్చే విధంగా మెరుగైన పాలన అందిస్తాం. అమరావతి పనులు పట్టాలెక్కాయి. పోలవరం పనులు వేగంగా జరుగుతున్నాయి. ప్రతి ఇంటిపై సోలార్ వెలుగులు రాబోతున్నాయి. ప్రజలందరూ తమ ఇళ్లపై సౌర విద్యుత్ ఉత్పత్తి చేస్తే విద్యుత్ బిల్లుల భారం ఉండదు. ప్రతి ఇల్లూ నెలకు 200 యూనిట్లు ఉత్పత్తి చేసుకునే అవకాశం ఉంది. ఇంటికో ఎంట్రప్రెన్యూర్ రావాలి. పేద, మధ్య తరగతి ప్రజలకు వైద్య ఖర్చులు భారంగా మారాయి. మధ్య తరగతి ప్రజలకు రూ.2 లక్షల 50 వేలు వైద్య బీమా సౌకర్యం కల్పిస్తాం. పేదలకు ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా రూ.25 లక్షల వరకూ వైద్య ఖర్చులకు సాయం చేస్తాం. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, మంచినీటి కుళాయి, మరుగుదొడ్లు, కరెంటు, దీపం కింద గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలన్నదే నా లక్ష్యం. డ్వాక్రా సంఘాలతో మహిళల ఆర్థిక స్థితిగతులు మరింత మెరుగు పరుస్తాం. చిత్తూరు జిల్లాలో సాగు, తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.. జిల్లాలో హార్టికల్చర్, డెయిరీ పెరిగింది. మామిడి ఆధార పరిశ్రమలు పెట్టి ఉపాధి కల్పిస్తాం. కేంద్ర నిధులనూ ఇతర అవసరాలకు మళ్లించిన వారి విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి. ప్రజలను నేను కోరేది ఒక్కటే. ఏ పార్టీ వల్ల లాభమో ప్రజలు ఆలోచించాలి. కులం, మతం, ప్రాంతాల వారీగా విభజించే వారితో రాష్ట్రానికి చేటు తప్పించి ఉపయోగం లేదని సీఎం చంద్రబాబు అన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు







**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

చిత్తూరు జిల్లా పర్యటన ముగించుకుని శనివారం సాయంత్రం 5.55 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని 6.07 గం.లకు గన్నవరం విమానాశ్రయంకు తిరుగు ప్రయాణమైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి సాదర వీడ్కోలు లభించింది.

తిరుపతి కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్, ఎస్పీ హర్ష వర్ధన్ రాజు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, ఎస్వీ యూనివర్సిటీ విసి ప్రొ.అప్పారావు, తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, స్టేట్ యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, మాజీ మంత్రి పరశరత్నం, మాజీ ఎంఎల్ఏ సుగుణమ్మ, మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, శ్రీకాళహస్తి ఆర్డీఓ భాను ప్రకాష్ రెడ్డి తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రికి సాదర వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

# వేడుకగా రుద్రాక్ష అంబారి వాహన సేవ



**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్‌న్యూస్:**

జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరుని వార్షిక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని శనివారం ఉదయం స్వామి అమ్మవార్ల రుద్రాక్ష అంబారి వాహన సేవ వేడుకగా నిర్వహించారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సభాపతి కల్యాణోత్సవం పురస్కరించుకొని స్వామిఅమ్మవార్లను రుద్రాక్ష అంబారీలపై అధిష్టింప చేసి పురఊరేగింపు చేశారు. వివిధ స్వర్ణాభరణాలను స్వామి అమ్మ వార్లకు అలంకరించారు. వేద పండితులు కర్పూర నీరాజనాలనంతరం సిద్ధం చేసిన వాహనాలపై స్వామి అమ్మవార్లను అధిష్టింప చేశారు. మంగళ వాయిద్యాలు, బ్యాండ్ మేళాలతో కోలాటాలు, శివ సంకీర్తనలు నడుమ స్వామి అమ్మ వార్ల వాహన సేవ అధ్యంతం వైభవంగా జరిగింది. స్వామి వారి వెంట వినాయక స్వామి, కుమారస్వామి, భక్తకన్నప్ప, చండికేశ్వరులు అనుసరించారు. కార్యక్రమంలో ఈఓ బాపిరెడ్డి, ఏఈఓ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి అనారోగ్యం

(మొదటిపేజీ తరువాయి)

చూపుగా ఆరోగ్య కేంద్రానికి వస్తు సమయం పూర్తి కాకముందే విధులు నిర్వర్తించకుండానే వెళ్ళిపోతున్నారు. తడ పట్టణంలో గల పొట్టిపాటి ఓబుల్ రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేదలకు సర్కారు వైద్యం అందని ద్రాక్షాల తయారైంది శనివారం డాక్టర్లు మూడు గంటలకే శుభం కార్డు పెట్టేశారు డాక్టర్లు లేకపోవడంతో రోగులు వైద్యం



కోసం పడిగాపులు కాశారు రిజిస్టర్లు సంతకాలు నమోదు చేశారు కానీ సంతకాలు చేసిన వారు విధులు నిర్వర్తించకుండానే మూడు గంటలకి ఇంటి బయలుదేరారు హాస్పిటల్ సిబ్బందిని డాక్టర్ ఎక్కడికెళ్లారు అని అడగగా పొంతన లేని సమాధానాలు చెబుతూ తప్పును కప్పిపుచ్చుతున్నారు వైద్యం కోసం వచ్చిన రోగులు డాక్టర్ లేకపోవడంతో ప్రవేట్ హాస్పిటల్‌కు వెళ్ళేందుకు స్తోమత లేక వైద్యం చేయించుకోలేక ఇబ్బందులకు గురవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ హాస్పిటల్ కు దీటుగా నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు కానీ ప్రభుత్వ ఆశయాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని డాక్టర్లకు జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ కరువైంది డాక్టర్లను పట్టించుకునేవారు లేకపోవడంతో వారికి ఇష్టం వచ్చిన సమయంలో వస్తు సమయం కాకముందే వెళ్ళిపోతున్నారు.






జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు లేదు గ్యారెంటీ : ఎంపీ గురుమూర్తి



**తిరుపతిరెవెన్యూ మేజర్‌న్యూస్:** కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలకు కేటాయించిన నిధులకి పొంతనే లేదు. అంకెల గారడీ తప్పితే అమలులో శూన్యం అని అర్దమవుతుంది. జగన్మోహన్ రెడ్డిని దూషించడం చంద్రబాబు నాయుడుని కీర్తించడం మాత్రమే ఈ బడ్జెట్ లో కనిపించింది. ఈ బడ్జెట్ తో ప్రజల ఆశలు, ఆకాంక్షలు, అభివృద్ధి పై పెట్టుకున్న ఆశలన్నీ ఆవిరయ్యాయి. మరోసారి రాష్ట్ర ప్రజలు చంద్రబాబు హామీలతో మోసపోయారు అన్నది స్పష్టమైంది. ఈ నిధుల కేటాయింపులు చూస్తుంటే బాబు ష్యూరిటీ భవిష్య త్తుకు లేదు గ్యారెంటీ లేదనిపిస్తుంది. లబ్దిదారుల సంఖ్యలో పెద్ద కోత పడేలా ఉంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి హయాంలోని గత ప్రభుత్వం ఏ పథకాలను ఏ తారీకుల్లో అమలు చేసే విషయాన్ని ఆ సంవత్సరం బడ్జెట్లో ప్రకటించేవారు. ఈ బడ్జెట్ లో అలాంటి చిత్తశుద్ధి, నిజాయితీ మచ్చుకైనా కనిపించలేదు. దీపం పథకం విషయంలో కూడా మహిళలకు మొండి చేయి చూపించారు. రాష్ట్రంలో 1.54 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉంటే సంవత్సరానికి 4115 కోట్లు ఖర్చవుతుంది కానీ ఈ బడ్జెట్ లో 2600 కోట్లు మాత్రమే కేటాయించారు. అలాగే పింఛన్ల విషయానికొస్తే గత సంవత్సరం మార్చి నెలలో 66 లక్షల 34 వేల 742 మంది లబ్ధిదారులు ఉండగా ఇందుకోసం 32 వేల కోట్లు కేటాయించాలి కానీ ఈ బడ్జెట్లో కేటాయించింది 27 వేల కోట్లు మాత్రమే. గతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలైన వైయస్సార్ చేయూత, వసతి దీవెన, ఆసరా, నేతన్న నేస్తం, కాపు నేస్తం, ఈ బీసీ నేస్తం, వాహన మిత్ర, జగనన్న తోడు, పిల్లలకు ఇంగ్లీష్ మీడియం చదువులు, నాడు నేడు, 0 వడ్డీ పంట రుణాలు, ఉచిత పంటల బీమా, లాంటి ఎన్నో పథకాలు ఆపివేసి బడుగు బలహీన వర్గాల ప్రజల ఆశలను ఈ కూటమి ప్రభుత్వం సమాధి చేసింది. విత్తనం సరఫరా నుంచి పంట అమ్మకం దాకా జగన్మోహన్ రెడ్డి గారు దూర దృష్టితో ఆర్బికే వ్యవస్థను ఏర్పాటు చేసి వ్యవసాయాన్ని పండగలా చేశారు. విత్తనాలు వేసే సమయంలో రైతుకు సాయంగా వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి రైతుల మోములో చిరునవ్వును చూశారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏడాదికి 20,000 ఇస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇందు కోసం 10 వేల 706 కోట్లు కేటాయించాల్సి ఉండగా ఈ కూటమి ప్రభుత్వం రైతులను నిలువెల్లా మోసం చేస్తూ 6300 కోట్లు మాత్రమే కేటాయించడం గమనార్హం. ఇక 0 వడ్డీ పంట రుణాలు, ఉచిత పంటల బీమా విషయానికొస్తే సరే సరి. మిగిలిన పథకాలు అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, నిరుద్యోగ భృతి, 18 సంవత్సరాలు పథకాలకు మోక్షమెప్పుడో చెప్పలేని దయనీయ స్థితిలో ఈ బడ్జెట్ ప్రతిబింబిస్తుంధి. ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కన పెట్టి, కేవలం అంకెల గారడీ చేయడం దారుణం. ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలి, ఈ అసమతుల్య బడ్జెట్‌ను ఖండించాలి, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించాలి, మోసపూరిత హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం నిలదీయాలి.

## శివ భక్తుల సేవలో తరించిన భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం వాయులింగేశ్వరుని సన్నిధిలో జరుగుతున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భారత్ స్కాట్స్ అండ్ గైడ్స్ కి చెందిన 300 మంది రోవర్లు, రేంజర్లు సేవలందించారు. శివరాత్రి రోజున ఆలయానికి విశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులను క్యూలైన్లను క్రమబద్ధికరించారు. మంచినీరు, మజ్జిక, బిస్కెట్లు, చిన్నపిల్లలకు పాలు వంటివి పంపిణీ చేశారు. ఆలయానికి వచ్చిన వికలాంగులకు సహాయంగా వెళ్లి, దర్శనం చేయించారు. ఆలయంలో తప్పిపోయిన చిన్నపిల్లలను వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చేందుకు తమ వంతుగా సహాయ పడ్డారు. రథోత్సవం, తెప్పోత్సవాలు, కళ్యానోత్సవాల్లో చేపట్టిన భద్రతా ఏర్పాట్లలో పోలీసులకు తోడ్పాటును అందించారు. శ్రీకాళహస్తిలోని మహిళా డిగ్రీ కళాశాల, కడపకు చెందిన శ్రీహరి డిగ్రీ కళాశాల, అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాలకు చెందిన 300 మంది రోవర్ లీడర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సేవలందించారు. వీరి సేవల పట్ల దేవస్థానం ఉన్నతాధికారులు, జిల్లా పోలీసు అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమం జిల్లా కార్యాలయ కమీషనర్ టి. రమేష్ బాబు ఆధ్వర్యంలో యూత్ చైర్మన్ అజారుద్దీన్, రేంజర్ లీడర్ ఎంవీ జ్యోతిర్మయి, రోవర్ లీడర్లు కె. ఆంజనేయులు, స్కౌట్ మాస్టర్లు మహేంద్ర, సుబ్రహ్మణ్యం, విద్యాసాగర్, ధనుష్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.







## 8 తేదీ వరకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా, ఐపిఎస్., ఆదేశాల మేరకు మార్చి 1 వ తేదీ నుండి 8 వ తేదీన జరగబోవు అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., నేతృత్వంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో శనివారం నుండి వారం రోజుల పాటు మహిళల భద్రత రక్షణకు సంబంధించిన పలు అంశాలపై మహిళా సాధికారత వారోత్సవాల నిర్వహణ ఈ కార్యక్రమంలో భాగంగా మార్చ్ 1 నాడు తిరుపతి జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పరిధిలో సంబంధిత పోలీసు అధికారుల సమక్షంలో పాఠశాల కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు ఓపెన్ హౌస్ (విధి నిర్వహణలో పోలీసు వారు వినియోగించు పరికరాల ఆయుధాల ప్రదర్శన) మరియు మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగింది. విద్యార్థినులకు మహిళల భద్రత పట్ల, పోలీసు విధుల పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో శనివారం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఓపెన్ హౌస్ కార్యక్రమం అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మెడిసిన్స్ అందించడం జరిగింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున (మార్చి 8న) జిల్లా కేంద్రంలో మహిళా, శిశు సంక్షేమశాఖ ఇతర శాఖల సహకారంతో అవగాహన ర్యాలీని నిర్వహించి, వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతి ప్రధానం చేస్తామని జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు తెలిపారు.

## శ్రీ శనీశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాయల చెరువు పంచాయతీ ఛాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ శనీశ్వర స్వామి ఆలయంలో శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం 5 గంటలకు స్వామివారిని సుప్రభాతంతో మేల్కొని 8 గంటలకు తైలాభిషేకం, 9 గంటలకు పంచామృతాభిషేకం, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్య శర్మ మాట్లాడుతూ ప్రతి శనివారం శనీశ్వర స్వామికి శని నివారణ పూజలు, గణపతి హెూమం, శని హెూమం, గోపూజ, అభయ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించబడునని తెలియజేశారు. శనీశ్వర స్వామి పూజల్లో అర్ధమ శని, అష్టమ శని, ఏలునాటి శని నివారణ పూజలు ప్రతి శనివారం జరుగుతాయని, ముఖ్యంగా శని త్రయోదశి రోజు శని నివారణ పూజలు చేసినచో మంచి ఫలితాలు లభిస్తాయని తెలియజేశారు. శ్రీ శనీశ్వర స్వామి అనుగ్రహం ఉంటే ఆరోగ్యం, విద్యా, ఉద్యోగం, వ్యాపారం , అన్నింటిలోనూ విజయం కలుగుతుందని తెలియజేశారు. ఆలయం కి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## రాష్ట్ర బడ్జెట్ ఉద్యోగులకు నిరాశే మిగిల్చింది

**- జిల్లా ఎస్ టి యు అధ్యక్ష, కార్యదర్శులు**





**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 వార్షిక బడ్జెట్‌లో ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ప్రాధాన్యత ఇవ్వలేదని రాష్ట్రోపాధ్యాయ సంఘం చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్షులు మదన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ లు విమర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్ టీ యు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మదన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ సుమారు 25 వేలకోట్ల రూపాయలు ఆర్థిక బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని డి ఎ, పిఆర్సి చెల్లింపు ఊసే లేదని, ఏపీ జి ఎల్ ఐ మెచ్యూరిటీ క్లెయిమ్స్ కు నిధుల కేటాయింపు లేదని, వీటి కోసం రెండేళ్ళగా ఉద్యోగులు ఎదురుచూస్తున్నారన్నారు. ఉద్యోగులు పాలసీ కాలపరిమితి తీరిన తరువాత, కొందరు అనారోగ్యంతో మరికొందరు ప్రమాదవశాత్తు సర్వీసులో మరణించిన వారి డెత్ క్లెయిమ్ నామినీకి ఇవ్వక రెండేళ్ళు దాటిపోయిందని, దేశం లోని అన్ని ఇన్సూరెన్స్ కంపెనీలను రెగ్యులేట్ చేసే "ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా" కూడా నోరు మెదపక ఉండటం ఆశ్చర్యకరం అన్నారు. పిఎఫ్ లోన్ పేమెంట్లు, ఫైనల్ పేమెంట్ల చెల్లింపుకై నిధుల కేటాయింపు లేదని, ఉద్యోగుల నెలవారి పి ఎఫ్ శాలరీ డిడక్షన్ లు, ఉద్యోగ ఉపాధ్యాయుల పదవి విరమణ తర్వాత చెల్లించు తుది మొత్తాలు సహితం పాలనకు వినియోగిస్తున్నారు కాని వారి అత్యవసరాలకు వైద్య ఖర్చులకోసం, కుటుంబ సభ్యుల వివాహాల ఖర్చు కొరకు ప్రైవేట్ అప్పులు చేసి ఇబ్బందులు పడుతుంటే బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం విచారకరమని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు 12 వ పి ఆర్ సి కమీషన్ నియామకం, మధ్యంతర భృతి ఐ ఆర్ ప్రకటనకై ఎదురు చూస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఈ బడ్జెట్ శరాఘాతం లాంటిదన్నారు. అనంతరంజిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ మాట్లాడుతూ 2019 జులై లో 11 వ పి ఆర్ సి తాలూకా ఐ ఆర్ తీసుకుని ఇప్పటికే ఐదు సంవత్సరాల 8 నెలలు అయ్యిందని,12 వ పి ఆర్ సి అమలు చేయవలసినది 2023 జులై నుండి అయితే ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు 20 నెలల కాలాన్ని నష్టపోయారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో సిపిఎస్, జిపిఎస్ , స్థానంలో మెరుగైన విధానాన్ని ప్రత్యామ్నాయ విధానాన్ని తీసుకొస్తామని హామీ ఇచ్చారని కానీ బడ్జెట్లో ఎలాంటి ప్రస్తావన చేయలేదని తెలిపారు. ఉద్యోగులక ఆర్థిక సర్వీసు పరమైన సమస్యలను మానవతా వాదంతో ఆలోచించడం లేదని,ఆశించిన ప్రతీసారి బంగపాటు ఎదురైతే, పరిస్థితి ఇలాగే ఉంటే ఉద్యోగ, ఉపాధ్యాయులుగా మేము ఉద్యమాలకు సిద్ధం కావడం తప్పదని తెలిపారు.

## వైష్ణవి పాల డైరీ కార్మికులకు జీతభత్యాలు వెంటనే చెల్లించండి

**-జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్**



**తిరుపతి ప్రెస్‌క్లబ్, మేజర్‌న్యూస్:** వైష్ణవి డైరీలో పనిచేస్తున్న కార్మికులకు తక్షణం జీతాలు చెల్లించాలని "జై భీమ్ ఆర్మీ" వ్యవస్థాపకుడు పులి శ్రీకాంత్ డైరీ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శనివారం కార్మికులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానం కల్తీ నెయ్యి విషయంగా వివాదాస్పదంగా మారి, దేశమంతటా గగ్గోలు పుట్టే విధంగా ప్రతి ఒక్కరు స్పందించిన విషయం తెలిసినదే. అందులో భాగంగా వైష్ణవి డైరీ కార్మికులకు చెల్లించవలసిన జీతభత్యాలు ఇంతవరకు చెల్లించ లేదన్నారు. సిట్ విచారణ కొరకు రెండు నెలలు కార్మికులను పిలిచి విచారణ జరిపి ఫ్యాక్టరీ నుంచి రావాల్సిన జీతభత్యాలను కార్మికులకు చెల్లించడంలో ప్రభుత్వ అధికారులు మరియు పాలపక్ష నేతలు విఫలమైనారని ఆరోపించారు. కారణం..వాళ్లకు రావాల్సిన జీతభత్యాలను ఇప్పించడంలో ఏ ఒక్కరు వాళ్ళని పట్టించుకోకుండా నడిరోడ్డున వదిలిన విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. అందులో భాగంగా ఈరోజు జై భీమ్ ఆర్మీ తరపున వైష్ణవి డైరీ కార్మికులు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలుపుతూ ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి కార్మికులకు రావలసిన జీతభత్యాలను ఇప్పించడంలో చొరవ చూపి కార్మికులకు,కార్మికుల కుటుంబాలకు తగు న్యాయం చెయ్యాలని డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో పోరాటం తీవ్ర రూపం దాల్చుతుందని జై భీమ్ ఆర్మీ తరపున హెచ్చరిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ స్టేట్ జనరల్ సెక్రెటరీ సైమన్ శ్రీనివాస్, సిఐటియు నాయకులు గంధం మని, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలమనేరు పోలీస్ స్టేషన్‌కు హాజరైన మాజీ ఎమ్మెల్యే

**పలమనేరు మేజర్ న్యూస్ :** 2024 సాధారణ ఎన్నికల అనంతరం కక్షపూరితంగా పలమనేరు మాజీ శాసనసభ్యులు వెంకటే గౌడపై అక్రమంగా నమోదైన పోలీస్ కేసుకు సంబంధించి షరుత్తులతో కూడిన బెయిల్ మంజూరైన విషయం విదితమే,అందులో భాగంగా శనివారం పలమనేరు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంకు చేరుకున్న వెంకటేగౌడను నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోలీస్ స్టేషన్ దగ్గర కలుసుకోవడం జరిగింది.రాష్ట్రంలో రాతియుగం నాటి పాలన సాగుతోంది. కోర్టులు, చట్టాలు అంటే కూటమి ప్రభుత్వానికి లెక్కలేదు. కొందరు ప్రభుత్వాధికారులు చట్ట వ్యతిరేకంగా పని చేస్తున్నారు. మానవ హక్కులను కాలరాస్తున్నారు.అరెస్టులతో వైఎస్సార్‌సీపీ నాయకులని, కార్యకర్తలని భయపెట్టలేరు. పాలకులు చట్టబద్ధంగా వ్యవహరిస్తే మంచిది.అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రతిపక్ష వైయస్సార్సీపీ నాయకుల మీద కూటమి ప్రభుత్వం దాడులు చేస్తోంది. ఇప్పుడు చంద్రబాబు అనుసరించిన విధానాలతోనే రాబోయే రోజుల్లో ఆయనకు ప్రజలు గుణపాఠాలు నేర్పబోతున్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ఎన్ని నిర్బంధాలు చేసిన జగనన్న సైనికుడిగా అధికారంలో ఉన్నప్పుడూ ఎంత నిబద్ధతతోని పని చేసినమో అంతే నిబద్ధతతో ముందుకు పోతామ్ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు చేసేదాకా పోరాడుతూనే ఉంటామ్ నిలదీస్తూనే ఉంటామని వెంకటే గౌడ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రహల్లాద, బాగా రెడ్డి, ఎర్రబల్లి శ్రీనివాసులు, ముజ్జు, రామకృష్ణ, షరీఫ్, రెడ్డప్ప రెడ్డి, శ్యామ్, నాగరాజా, తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి స్వాగతం - జనసేన ఇంఛార్జి వినుత కోటా



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** చిత్తూరు జిల్లా జీడీ నెల్లూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి తిరుపతి విమానాశ్రయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ%శీ% జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం పలు ప్రజా సమస్యలు పట్ల ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

## పోలీసులను ఆశ్రయించిన ప్రేమ జంట

**రొంపిచెర్లమేజర్ న్యూస్:** రొంపిచెర్ల పోలీసులను ఒక ప్రేమ జంట ఆశ్రయం కోరారు. తిరుపతి జిల్లా భాకరాపేటకు చెందిన దిలీప్, చిత్తూరు జిల్లా రొంపిచెర్ల మండలం దద్దాలవారిపల్లి కి చెందిన ధనలక్ష్మి వీరు మూడు సంవత్సరాలుగా ప్రేమించుకుంటున్నామని మూడు రోజుల క్రితం ఒక దేవాలయంలో వివాహం చేసుకున్నామని పోలీసులకు తెలిపారు. మా పెద్దల నుండి మాకు రక్షణ కల్పించాలని రొంపిచెర్ల పోలీసులను కోరారు. ఇద్దరు మేజర్లు కావడంతో ఏఎస్ఐ మధు వారికి రక్షణ కల్పిస్తామని తెలిపారు.



## మాదిగ అమరవీరులకు నివాళులు

**రొంపిచెర్ల మేజర్‌న్యూస్:** మండలంలోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్సీ వర్గీకరణ పోరులో అసూవులు బాసిన మాదిగ అమరవీరుల త్యాగాలను ప్రతి సంవత్సరం మార్చి నెల ఒకటవ తేదీన ఎమ్మార్పీఎస్ సంఘం అమరుల దినంగా నివాళులు అర్పిస్తారు. కార్యక్రమంలో భాగంగా రొంపిచెర్లలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యావేత్త డాక్టర్ టి రఘునాథ్ మాట్లాడుతూ 1994 జూలై 7న మందకృష్ణ మాదిగ సామాజిక న్యాయం కోసం ఎస్సీ కులాల్లో అసమానతలు గుర్తించి వర్గీకరణ కోరుతూ ఎంఆర్పిఎస్ ను ప్రకాశం జిల్లా ఈదు ముడి గ్రామంలో స్థాపించి మూడు దశాబ్దాలు సుదీర్ఘ పోరాట ఫలితంగా గత సంవత్సరం ఆగస్టు 1న భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణను ఆయా రాష్ట్రాలు చేసుకోవచ్చని తీర్పును వెలువరించింది 30 సంవత్సరాల ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలోనూ నాగేశ్వరరావు,మస్తాన్ ,అనంతపురం జిల్లాలో తెల్లబండ్ల రవి కాంగ్రెస్ పాలనలో ఆనాడు వర్గీకరణ హామీ విషయంలో మాట తప్పడంతో సురేందర్, దామోదర్, మహేష్ యువకులు, అసెంబ్లీ ముట్టడించి ఆత్మ బలిదానాలు చేసుకున్నారు. అలాగే మాదిగ జాతి ఆడబిడ్డ వీర వనిత భారతి మాదిగ ధర్నాలు నిర్వహిస్తున్న సమయంలో మరణించారు ,సీనియర్ నేతలు ప్రకాష్ మాదిగ పోతన్న ఉమ్మడి చిత్తూరు జిల్లాలో పుంగనూరు నియోజకవర్గ స్థానికులు మిద్దింటి వెంకటస్వామి ఇలా చెప్పుకుంటూ పోతే ఎందరో తమ ప్రాణాలను పణంగా పెట్టి మాదిగ జాతి కోసం అమరవీరులయ్యారు వారి యొక్క త్యాగాల ఫలితమే నేడు ఎస్సీ వర్గీకరణ విజయానికి మూల కారణం అయిందని ,వారి గౌరవార్థకంగా జ్ఞాపకార్థకంగా స్మరణ దినం రోజు నివాళులు అర్పించడం ఆనవాయితీ. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యమాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రక్షణగా భరోసా ఇవ్వాలని ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇచ్చి ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ సంఘం తరఫున విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు జల్లు గిరిబాబు, స్థానికలు రవి, గిరి, రఫీ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## అలిపిరి పాదాల మండపం శ్రీ వేంకటేశ్వరశ్వమివారి ఆలయంలో శాస్త్రోక్తంగా బాలాలయం

**తిరుపతి బ్యూరో ,మేజర్ న్యూస్ :** తిరుపతిలోని అలిపిరి పాదాల మండపం వద్ద గల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయం, శ్రీ లక్ష్మీ నారాయణస్వామివారి ఆలయానికి అనుబంధంగా ఉన్న శ్రీ గోదా అమ్మవారి ఆలయంలో అష్టబంధనం కారణంగా శనివారం ఉదయం బాలాలయ సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. మార్చి 3వ తేదీన పూర్ణాహుతితో ఈ కార్యక్రమాలు ముగియనున్నాయి. ఇందులో భాగంగా మార్చి 1న శనివారం ఉదయం 8 గంటలకు పుణ్యాహవచనం, వాస్తు హెూమం, అకల్మష హెూమం, రక్షాబంధనం, ఇతర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు కుంభస్థాపన, కళాకర్షణ, అగ్నిప్రతిష్ట, కుంభాలను యాగశాలకు తీసుకొచ్చి వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. మార్చి 2వ తేదీ ఉదయం 8 గంటలకు యాగశాలలో పంచ గవ్యాదివాసం, క్షేరాధివాసం, జలదివాసం నిర్వహించనున్నారు. సాయంత్రం వైదిక కార్యక్రమాలు జరుగనున్నాయి. మార్చి 3వ తేదీ ఉదయం 8 గంటలకు యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షణ నిర్వహిస్తారు. ఉదయం 9.20 నుండి 9.55 గంటల మధ్య మేష లగ్నంలో బాలాలయ సంప్రోక్షణం చేపడతారు. గర్భాలయంలో జీర్ణోద్ధరణ కోసం "బాలాలయం" చేపడతారు. ఇందుకోసం ఆలయంలోని ముఖ మండపంలో నమూనా ఆలయం ఏర్పాటుచేసి గర్భాలయంలోని మూలవర్ల చిత్రపటాలను ఏర్పాటు చేస్తారు. తదుపరి మహా సంప్రోక్షణ జరిగే వరకు స్వామి, అమ్మవార్లకు నిత్యకైంకర్యాలన్నీ ఇక్కడే నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు,వైఖానస ఆగమ సలహాదారు మోహన రంగాచార్యులు, రుత్వికులు ఆలయ ఏఈఓ ముని కృష్ణారెడ్డి, శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, సలహాదారులు సీతారామచార్యులు, కంకణబట్టర్ మురళీకృష్ణ చార్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.





## నవోదయం 2.0 కార్యక్రమం

**శ్రీకాళహస్తిరూరల్ మేజర్‌న్యూస్:** అసిస్టెంట్ కమిషనర్ ఎక్సైజ్ చిత్తూరు. వారి ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వారు. వారి సిబ్బంది శ్రీకాళహస్తి రూరల్ మండలం మెలచూర్ గ్రామం నందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చేపట్టిన నవోదయం 2.0 కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం, గ్రామమునందు అక్రమ నాటుసారాయి తయారీ విధానాన్ని మరియు నాటుసారా సేవించువారిని పూర్తిగా నిర్మూలించే దిశగా అడుగులు వేయుటకు ఈ కార్యక్రమాలను చేయడం జరిగినది. గ్రామమునందు గ్రామాధికారులు మరియు ఎక్సైజ్ అధికారులు గ్రామస్తులకు అటువంటి అక్రమ నాటుసారాయి గురించి వాటి దుష్ప్రభావాలగురించి తెలియజేసి తయారీదారులను, సేవించువారిని పూర్తిగా మాన్పించుటకు ఈ కార్యక్రమం నందు పాల్గొన్నవారు వాసుదేవ చౌదరి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి, లావణ్య ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇనస్పెక్టర్ శ్రీకాళహస్తి, ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీకాళహస్తి మరియు సిబ్బంది ,సచివాలయ సిబ్బంది, వీఆర్వో, స్కూల్ హెడ్ మాస్టర్,సర్పంచ్, ఫారెస్ట్ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.





## ఘనంగా మాదిగ అమరవీరుల దినోత్సవం

**పలమనేరు మేజర్ న్యూస్ :** పలమనేరు నియోజకవర్గంలోని కొలమాసన పల్లి పంచాయతీ పరిధి బెలుపల్లి క్రాస్ వద్ద డ్రమ్స్ మణి ఆధ్వర్యంలో జరిగిన,మాదిగ అమరవీరుల దినోత్సవంలో ముఖ్య అతిథులుగా హాజరైనారు. అమరవీరులకు జోహార్లు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి నాయకులు పలమనేరు నియోజకవర్గం గౌరవ అధ్యక్షులు జె. హరికృష్ణ మాదిగ, బైరెడ్డిపల్లి మండల ఇన్చార్జి మల్లికార్జున మాదిగ, పలమనేరు మండల ఇంచార్జ్ ప్రకాష్ మాదిగ,బెలుపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వార్షిక క్రీడా దినోత్సవం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న రాజా కుమారస్వామి రాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షిక క్రీడా దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరరావు గారు అధ్యక్షత వహించారు. కార్వేటి నగరం ఎంఈఓ విజయ్ కుమార్, ఎంఈఓ 2 మనోజ్ కుమార్ అతిథులుగా విచ్చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఎనిమిది వేల రూపాయలు విలువ గల మెడల్స్ మరియు ట్రోఫీలను అందించడం జరిగింది, వీటిని గాజులమండ్యం గ్రామానికి చెందిన శశిధర్ రెడ్డి విరాళంగా ఇవ్వడం జరిగినది, వీరిని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. పాఠశాల వ్యాయామ సంచాలకులు మాండవ్య కార్యక్రమాన్ని పరివేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, సీ ఆర్ పీ సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.









# ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

**చిత్తూరుబ్యూరో, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఒక్క రోజు పర్యటనలో భాగంగా శనివారం మధ్యాహ్నం 12.28 గంటల కు గంగాధర్ నెల్లూరు మండలం,రామానాయుడు పల్లె వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి జిల్లా ఇంచార్జి మంత్రి ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు, అనంతపురం రేయింజ్ డి ఐ జి.షిమోషీ బాజ్ భాయ్,జిల్లా ఎస్పీ మణికంఠ చెందొలు, గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వి.యం థామస్, ఎమ్మెల్యేలు పలమనేరు, చిత్తూరు, నగరి, యన్.అమరనాద్ రెడ్డి, గురజాల జగన్ మోహన్,బాను ప్రకాష్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, క డ, పి డి వికాస్ మర్మత్, డి ఎఫ్ ఓ.భరణి,అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ ముఖ్యమంత్రి కి స్వాగతం పలికారు. అక్కడి నుండి ముఖ్యమంత్రి నేరుగా నియోజకవర్గ కేంద్రంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందించేందుకు అలాగే స్టాల్స్ ల పరిశీలన ప్రజావేదిక కార్యక్రమానికి బయలుదేరి వెళ్లారు.

## ఎంపీ దగ్గుమళ్ళను ప్రశంసించిన సీఎం చంద్రబాబు

చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రశంసించారు. ఆయన స్ఫూర్తితో పనిచేయాలని టిడిపి శ్రేణులకు సీఎం పిలుపునిచ్చారు. శనివారం గంగాధర నెల్లూరు జరిగిన ప్రజా వేదికలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుచిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. చిత్తూరు పార్లమెంటు సభ్యులు ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ నిష్పక్షపాతంగా ప్రజా సేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న తపన ఆయనలో ఉందని, ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలన్న పట్టుదల కలిగిన వ్యక్తి చిత్తూరు ఎంపీ అని, సీఎం చంద్రబాబు అభినందించారు. ఆయన అందిస్తున్న సేవలను జీడి నెల్లూరు నియోజకవర్గం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, ఇదే స్ఫూర్తితో మిగతావారు కూడా పనిచేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి తెలియజేశారు.











## ముఖ్యమంత్రిని కలిసిన మైనార్టీ నాయకులు

**పుంగనూరు మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని పుంగనూరు పట్టణ ముస్లిం మైనారిటీ మత గురువులు మత పెద్దలు మరియు అంజుమాన్ కమిటీ సభ్యులు కలిసి వక్ఫ్‌బోర్డు సమస్య పైన తమ బాధలను వివరించారు పట్టణం నందు ఉర్దూ జూనియర్ కళాశాల ఏర్పాటుపై వినతి పత్రం సమర్పించారు ముస్లిం మైనారిటీ మతపెద్దలు అంజుమన్ కమిటీ సభ్యులు నారా చంద్రబాబు నాయుడుని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని, చల్లా రామచంద్రారెడ్డి ని దుస్సాల వులతో సన్మానించారుఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన ముస్లిం మైనార్టీ మత పెద్దలు అంజుమన్ కమిటీ సభ్యులు ఇబ్రహీం ఇస్మాయిల్ జాఫర్‌తెలుగుదేశం పార్టీ నాయకులు షామీర్ లాల్ అంజద్ సల్మాన్ పాల్గొన్నారు.



## మార్చిలో కోదండరామాలయంలో విశేష ఉత్సవాలు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మార్చి నెలలో విశేష ఉత్సవాలు జరుగనున్నాయి. మార్చి 8, 15, 22, 29వ తేదీల్లో శనివారం సందర్భంగా ఉదయం 6 గంటలకు శ్రీ సీతారామ లక్ష్మణుల మూలవర్ల అభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5 గంటలకు స్వామి, అమ్మవారి ఉత్సవమూర్తులను నాలుగు మాడ వీధుల్లో ఊరేగిస్తారు. అనంతరం ఆలయంలో ఊంజల్‌సేవ జరుగనుంది. మార్చి 9వ తేదీ పునర్వసు నక్షత్రం సందర్భంగా ఉదయం 11 గంటలకు శ్రీ సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. మార్చి 14వ తేదీ పౌర్ణమి నాడు ఆలయంలో ఉదయం 8.30 గంటలకు అష్టోత్తర శతకలశాభిషేకం జరుగనుంది. ఈ సందర్భంగా సాయంత్రం 5.30 గంటలకు శ్రీ సీత లక్ష్మణ సమేత శ్రీ కోదండరామస్వామివారు ఆలయ నాలుగు మాడ వీధుల ఊరేగి దర్శనం ఇవ్వనున్నారు, మార్చి 25వ తేదీన శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మార్చి 26వ తేదీన శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ, మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద 27,518 కోట్లు



కేటాయించడం ద్వారా 65 లక్షల మంది పెన్షన్ దారులకు దేశంలో ఎక్కడా లేనివిధంగా ఒకేసారి నాలుగు వేల రూపాయలు ఇచ్చే విధంగా ఈరోజు సంక్షేమానికి పెద్దపీట వేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది నారా చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మాత్రమే అని తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,గొల్ల నరసింహ యాదవ్ తెలిపారు.

యువ గలములో నారా లోకేష్ బాబు ఇచ్చిన హామీ మేరకు యువతకు ఉద్యోగ కల్పన లో భాగంగా 20 లక్షల ఉద్యోగాలని కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అదేవిధంగా ఐటీ మంత్రి లోకేష్ నిరంతరం శ్రమ పడుతూ పెట్టుబడుల లక్ష్యంగా పెట్టుకుని ఆరు లక్షల కోట్లకు ఎంఓ యూలు కుదుర్చి లక్షలాది ఉద్యోగాలు అతి త్వరలో యువతకు కల్పిస్తున్నారని తెలియజేశారు. బడ్జెట్లో వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యతను ఇచ్చి బడ్జెట్లో కేటాయించారు బీసీలు అభివృద్ధికి 47,456 కోట్లు మైనార్టీలకు 5,434 కోట్లు ఎస్సీలకు 15, వేల కోట్లు ఎస్టీలకు 8,159 కోట్లు అన్నదాత సుఖీభవ పథకం కింద 6300 కోట్లు కేటాయించి ప్రతి రైతుకి 20 వేల రూపాయలు ఇవ్వడానికి పూనుకోవడం జరిగిందన్నారు. ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచిత పథకానికి 2,600 కోట్లు కేటాయించడం.తల్లికి వందనం పేరుతో చదువుకునే బిడ్డలకు ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు లో కూడా ఎంతమంది పిల్లలు ఉన్నా అవకాశం ఇస్తూ సంవత్సరానికి 15000 ఇచ్చే విధంగా 9400 కేటాయించడం శుభపరిణామం అని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లను అభివృద్ధి చేయడానికి బడ్జెట్లో 18 87 కోట్లను కేటాయించడం జరిగింది అదేవిధంగా ఆర్ అండ్ బి రోడ్లకు ఎనిమిది వేల 785 కోట్లు కేటాయించి ఎక్కడ గుంతలు లేకుండా జవాబుదారీగా అభివృద్ధి చేసే ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కూటమి ప్రభుత్వం చంద్రన్న పాలనలో మాత్రమే జరుగుతుందనిపేద బడుగు బలహీన వర్గాలకు మేలు చేకూరే ప్రభుత్వం అని మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ సిక్స్ హామీ పథకాల అమలకు కృతనిశ్చయంతో ఉండి బడ్జెట్ కేటాయింపులు జరగడం ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కూటమి ప్రభుత్వానికే చంద్రబాబు నాయుడు కి దక్కుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ శ్రీధర్ వర్మ, నాలుగో డివిజన్ అధ్యక్షుడు నాగరాజు, 19వ డివిజన్ అధ్యక్షుడు మధుసూదన్ రావు, 12వ డివిజన్ అధ్యక్షుడు రామారావు, మూడో డివిజన్ అధ్యక్షుడు నందగోపాల్, 15, 14 డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## ప్రశాంతంగా తొలి రోజు ఇంటర్ పరీక్షలు ప్రారంభం

**తొలి రోజు 32 మంది విద్యార్థులు గైర్హాజరు**
**ప్రభుత్వ జూనియర్ కాలేజ్ పరీక్ష కేంద్రం వద్ద కనిపించనంత ఎత్తులో హాల్ టికెట్లు నెంబర్లు**
**హాల్‌టికెట్ నెంబర్లు చూసుకునేందుకు ఇబ్బందులు పడ్డ విద్యార్థులు**
**పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన తహసీల్దార్ నరసింహారావు**



**సూళ్లూరుపేట మేజర్‌న్యూస్:** సులూరుపేట పట్టణంలో శనివారం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర పరీక్షలు ప్రారంభమయ్యాయి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, విక్రమ్ కాలేజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల నందు ప్రభుత్వం పరీక్ష కేంద్రాలుగా నియమించారు. ఈ మూడు కేంద్రాలలో 32 మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. వీటిలో విక్రమ్ జూనియర్ కాలేజీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి అయితే స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మాత్రం వీటికి విరుద్ధంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంటర్ పరీక్ష నిర్వహణలో అధికారులు హాల్ టికెట్ నెంబర్లను విద్యార్థులకు చూడలేనంత ఎత్తులో అంటించడంతో విద్యార్థులు గందరగోళ పరిస్థితి ఏర్పడింది దీనిని గమనించిన తల్లిదండ్రులు పరీక్ష నిర్వహణ అధికారులను నిలదీశారు దీంతో విద్యార్థుల తల్లిదండ్రు లు ఆవేదన వ్యక్తం చేశారు పరీక్ష కేంద్రానికి నియమించిన చీఫ్ ను మీడియా ప్రశ్నించగా మీరు లోపలికి రాకూడదు బయటికి వెళ్ళండి మేము చూసుకుంటాం అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇచ్చారు. అయితే చీఫ్ ఇక్కడ వ్యవహరిస్తున్న తీరును విద్యార్థి తల్లిదండ్రులు తప్పుపట్టారు. ఈ అంశంపై సూళ్లూరుపేట తాసిల్దార్ ను వివరణ కోరగా అవసరమైన చర్యలు వెంటనే తీసుకుంటామని భవిష్యత్తులో ఎటువంటి తప్పిదాలు పునరావతం కాకుండా చూస్తామని తెలిపారు. అంతేకాకుండా పరీక్ష కేంద్రాల వద్ద సూళ్లూరుపేట సిఐ ఈ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఎస్సై వి బ్రహ్మనాయుడు పర్యవేక్షణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం తాసిల్దార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు విచ్చేసి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు ఇలాంటి సంఘటనలు మరల పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులకు తెలిపారు.





## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం పురపాలక సంఘంలో అన్ని మసీదుల నందు రేపటినుండి స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ నిర్వహిస్తామని మరియు ఎక్కడ వాటర్ మరియు శానిటేషన్ సమస్య రాకుండా చూసుకోవాలని మున్సిపల్ సిబ్బందికి కమిషనర్ శ్రీనివాసరావు తగు సూచనలు జారీ చేశారు.నేటి నుండీ ముస్లిం సోదరులకు రంజాన్ నెలవంక మొదలైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మసీదుల యందు శానిటేషన్ మరియు వాటర్ సమస్య ఉంటే తమ దృష్టికి ఫోన్ కాల్ ద్వారాగాని ప్రత్యక్షంగాగాని తీసుకురావాలని కమిషనర్ తెలియజేశారు.



## లారీ, ద్విచక్ర వాహనం ఢీ.. ఇద్దరు మృతి

**ఒకరి పరిస్థితి విషమం**



**శాంతిపురం మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మఠం గ్రామం వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు మరియు రాళ్ళబూదుగూరు పోలీసులు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి బైరెడ్డిపల్లి మండలం మూగనపల్లి గ్రామానికి చెందిన మునిరాజు భార్య తులసమ్మ(45) వారి కుమారులు రవితేజ(19), పవన్(21)తో కలిసి తమ పల్సర్ ద్విచక్ర వాహనంపై శాంతిపురం మండలం సోగడబళ్ళ,వెంకటేపల్లి గ్రామాల మధ్య ఉన్న శ్రీ ఎల్లమాంబ అమ్మవారి వార్షికోత్సవాలకు వస్తుండగా మార్గమధ్యలో మఠం గ్రామం వద్ద కుప్పం పలమనేరు రోడ్డుపై కుప్పం వైపు నుండి ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తొలిసమ్మ రవితేజ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయాలైన పవన్ ను 108 ద్వారా పిఎస్ ఆస్పత్రికి తరలించారు.రాళ్ళబూదుగూరు పోలీసులు ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ను అదుపులోకి తీసుకొని మరణించిన వారి మృతదేహాలను పంచనామా నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

